ప్రజాశక్తి

సోమవారం 9 జనవరి 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

మైనార్టీలకు భద్రత కరువైంది

- ముస్లింల సంక్షేమం పట్టని పాలకులు
- ఆవాజ్ రాష్ట్ర 2వ మహాసభల్లో వక్తలు
- ఉత్సాహంగా ప్రారంభమైన మహాసభలు

ఆవాజ్ ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు

దేశంలో బిజెపి అనుసరిస్తున్న విధానాలతో ముస్లిం మైనార్టీలకు భద్రత కరువైందని, రోజురోజుకీ మైనార్టీలపై భౌతిక, సైద్ధాంతిక దాడి తీవ్రమౌతుందని వక్తలు పేర్కొన్నారు. స్థానిక పొన్నూరు రోడ్డులోని లాల్‌జాన్‌భాషా షాదీఖానాలో ఆవాజ్ రాష్ట్ర 2వ మహాసభ ఆదివారం ప్రారంభమైంది. ఎండి మృతజా ప్రాంగణంలో జరిగిన మహాసభలకు ఎస్.ఎ.సుభాన్, ఎస్.కె జిలానీ, అష్రాఫ్, రషీద్ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. తొలుత అవాజ్ రాష్ట్ర కన్వీనర్ ఎం.ఎ.చిష్టీ అధ్యక్షతన 'భారత రాజ్యాంగం-లౌకికవాదం పరిరక్షణ' అనే అంశంపై జరిగిన రాష్ట్ర సదస్సులో ముఖ్య వక్తగా ఏపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్, ఎమ్మెల్సీ, మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు, అవాజ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎం.ఎ.గపూర్ తదితరులు ప్రసంగించారు. ప్రారంభ ఉపన్యాసం చేసిన కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ దేశంలో మైనార్టీలకు, దళితులకు భద్రత కరువైందని చెప్పారు. మోడీ 8 ఏళ్ల పాలనలో ముస్లిం మైనార్టీలకు వ్యతిరేక సిఎఎ, ఎన్‌ఆర్‌సి, 370 ఆర్టికల్ రద్దు వంటి చర్యలతోపాటు, వారి ఆచారాలు, వస్త్రధారణ, ఆహార అలవాట్లను వివాదం చేస్తుందని విమర్శించారు. భిన్న మతాలు, భిన్న సంస్కృతులు

2 లో

ఆవాజ్ జెండా ఆవిష్కరణలో ప్రతినిధులు , నాయకులు

ఆవాజ్ రాష్ట్ర మహాసభ సందర్భంగా సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ఉద్యోగుల్లో టెన్షన్

ప్రభుత్వ నిఘాపై కలకలం

ఆస్పత్రులపై ప్రత్యేక తనిఖీలు జరిగేనా?

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉద్యోగులు, ఉపాధ్యాయుల్లో టెన్షన్ పెరుగుతోంది. ఒకటో తేదీన వచ్చే జీతాలు ఇప్పుడు ఎప్పుడు వస్తాయో తెలియని టెన్షన్ ఒక వైపు వెంటాడుతుండగా మరో వైపు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు నిబంధనలతో ఉద్యోగులు హడలెత్తిపోతున్నారు. ఉద్యోగుల సాధారణ జీవనానికి ఈ పరిణామాలు ఇబ్బందికరంగా మారాయి. 58 ఏళ్లకు రిటైరు కావాల్సిన వారిని టిడిపి, వైసిపి ప్రభుత్వాలు చెరీ రెండేళ్లు పొడిగించి 62 వరకు పనిచేసేందుకు అవకాశం కల్పించాయి. ప్రస్తుతం జిల్లాలో 35 వేల మంది శాశ్వత ప్రాతిపదికన పనిచేసే ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఉన్నారు. వీరు కాక సచివాలయాల ఉద్యోగులు మరో 14 వేల మంది వరకూఉన్నారు. 50 ఏళ్లుపైబడిన ఉద్యోగులు 30 శాతంకుపైగా ఉన్నారు. దాదాపు 30 నుంచి 35 ఏళ్ల సర్వీసులో తాము ఎన్నడూ ఎదుర్కొనని ఇబ్బందులను ఇప్పుడు ఎదుర్కొంటున్నామని పీనియర్ ఉద్యోగులు వాపోతున్నారు. బయోమెట్రిక్ విధానం స్థానంలో ముఖ గుర్తింపు ఆధారిత అటెండెన్సుకు సైతం ఉద్యోగులు సిద్ధపడ్డారు. తాజాగా ఉద్యోగులపై వివిధ రూపాల్లో నిఘా అమలు చేస్తున్నట్లు వచ్చిన ఆదేశాలతో వారిలో మరింత టెన్షన్‌ను పెంచుతున్నాయి. ముఖ్యంగా 58 ఏళ్లపై బడిన వారు ఎక్కువగా అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ నిఘా పెరిగిందన్న వార్తలు వారిని మరింత ఇబ్బందికి గురి చేస్తున్నాయి. ఉద్యోగులను కట్టడి చేసేందుకు ప్రభుత్వం ఒక్కో అస్త్రాన్ని బయటకు తీస్తోంది. తాజాగా కార్యాలయాల్లో ఉద్యోగులు ఉంటున్నారా?. అటెండెన్సు వేసి బయటకు వెళ్తున్నారా అనే కోణంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఉద్యోగుల పనివిధానం, హాజరుపై ఆకస్మిక తనిఖీలకు స్కాడ్ బృందాలనునియమిస్తోంది. గ్రామ, వార్డు సచివాలయాల నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు వివిధ స్థాయిలో ఉద్యోగులపై నిఘా ఉంటుంది. ఈమేరకు తగిన నిఘా విధించాలని గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు అందాయి. రెవెన్యూ డివిజన్ల వారీగా స్కాడ్‌లను ఏర్పాటు చేస్తారు. ఉద్యోగులు ముఖ ఆధారిత హాజరు నమోదు తరువాత తమ సీట్లలో ఉంటున్నారా లేదా అని ఈ స్కాడ్‌ల ద్వారా పరిశీలన చేయనున్నారు. ప్రధానంగా పలు పిహెచ్‌సిలు, ఏరియా ఆస్పత్రులు, జిల్లాఆస్పత్రుల్లో వైద్యులు డ్యూటీలో ఉండకుండా

2 లో

తుళ్లూరులో రాజధాని కార్మికుల విజయోత్సవ ర్యాలీ

కార్మికుల పోరాట విజయం

రాజధాని ప్రాంతం తుళ్లూరులో విజయోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని పారిశుధ్య కార్మికులు 70 రోజులు పోరాడి పెండింగ్ జీతాలు, జనవరి నుండి పని సాధించుకున్నారని రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి, సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు అన్నారు. పోరాటాల వల్లనే కార్మికులు విజయం సాధించారని చెప్పారు. ఆదివారం తుళ్లూరులోని సిఐటియు కార్యాలయం లో పారిశుధ్య కార్మికుల విజయోత్సవ సభ సంఘం అధ్యక్షురాలు చెరుకూరి సుశీల అధ్యక్షతన జరిగింది. అనంతరం కార్యాలయం దగ్గర నుంచి తులసి థియేటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రవి, భాగ్య రాజు మాట్లాడుతూ, రాజధాని లోని 29 గ్రామాలలో పారిశుధ్య కార్మికుల సంఘం ఆధ్వర్యంలో 70 రోజులపాటు వివిధ రూపాల్లో దశలవారీ ఆందోళన చేపట్టి ఐదు నెలల పెండింగ్ జీతాలను,

2 లో

పెదకాకానిలో మిర్చి పొలాన్ని పరిశీలిస్తున్న పాశం రామారావు తదితరులు

మిర్చి పంటకు ఎర్రనల్లి తెగులు

పొలాలను పరిశీలించిన రైతు సంఘం నేతలు

అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచన

▶ 2లో

ప్రశాంతంగా గ్రూపు-1 పరీక్షలు

సిపిఎం పల్నాడు జిల్లా విస్తృత సమావేశంలో మాట్లాడుతున్న ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, వేదికపైన జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ తదితరులు

విద్యుత్ మీటర్లకు ప్రజాధనం వృథా

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - నరసరావుపేట

రాజన్న రాజ్యం అని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్‌కు రూ. 6 వేల కోట్లు ఖర్చుపెట్టి మీటర్లు పెట్టి ప్రజా ధనాన్ని ఎందుకు వృథా చేశారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. డిస్కంలను ప్రైవేటుపరం చేస్తే చూస్తూ ఊరుకోమని ఉచిత విద్యుత్ పై 30 ఏళ్ల గ్యారెంటీ కాకుండా ఉచిత విద్యుత్ గ్యారెంటీ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఆదివారం పల్నాడు జిల్లా నరసరావుపేటలో కోటప్పకొండ రోడ్డులో సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ లక్ష్మేశ్వరరెడ్డి అధ్యక్షత విస్తృత సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లాలో ఏర్పాటు చేయనున్న విజ్ఞాన కేంద్రానికి పల్నాడు ప్రాంతానికి ఉన్న సుదీర్ఘ చరిత్ర నేపథ్యంలో పల్నాడు విజ్ఞాన కేంద్రం ట్రస్ట్‌గా నామకరణం చేసినట్లుగా పేర్కొన్నారు. పల్నాడు విజ్ఞాన కేంద్రం

2 లో

మిర్చి పంటకు ఎర్రనల్లి తెగులు

పొలాలను పరిశీలించిన రైతు సంఘం నేతలు

అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచన

ప్రజాశక్తి - మంగళగిరి

జిల్లాలో మిర్చిపంటకు ఎర్రనల్లి తెగులు సోకి పంట దిగుబడి తగ్గే ప్రమాదముందని, నివారణకు వ్యవసాయ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు పాశం రామారావు కోరారు. ఆదివారం పెదకాకానిలోని మిర్చి పంట పోలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ ఇప్పటికే రైతులు కౌలు కాకుండా ఎకరాకు రూ.లక్ష పెట్టుబడి పెట్టారని, మిర్చి కోతలకు వచ్చే సమయంలో ఎర్రనల్లి తెగులు వచ్చిందన్నారు. ఫలితంగా పంట ఎదుగుదల లేకపోవడం, పూత, పిందె రాలిపోవడం, ఆకులు ముడతలు పడి ఎండిపోవడం జరుగుతుందన్నారు. రెండు రోజులకు ఒకసారి తెగులు మందులు వాడుతున్నా ఫలితం లేదని రైతులు సంఘం నాయకులకు తెలిపారు. వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి పోలాలలో పర్యటించి రైతులకు తగు సూచనలు ఇవ్వాలని, తెగుళ్ళ నివారణకు కృషి చేయాలని కోరారు. కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి నీలాంబరం మాట్లాడుతూ పోలాల్లో పందులు సంచరిస్తూ మొక్క జొన్న పంటలను నాశనం చేస్తున్నాయన్నారు. సచివాలయ అధికారులు స్పందించి వీటి నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శి ఎన్.శివాజి, నాయకులు బాబురావు, రైతులు పాలూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పోరాట విజయం

రాజధాని విజయోత్సవ ర్యాలీ

(మొదటిపేజీ తరువాయి)

జనవరి నుండి పారిశుధ్య విధులలో కొనసాగేలా విజయం సాధించిన కార్మికులకు జేజేలు తెలిపారు.కార్మికుల పెండింగ్ జీతాలు, వారి పనిని జనవరి నుండి కొనసాగించేలా ముఖ్యమంత్రి, మంత్రుల దష్టికి తీసుకు వెళ్లి కార్మికులకు మద్దతుగా నిలిచిన ప్రజాప్రతినిధులు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్మికులు సంఘటితమై వివిధ రూపాలలో నిరసనలు, ఆందోళనలు, ధర్నాలు, భిక్షాటనలు,నిరాహార దీక్షలతో పాటు సిఆర్డిఏ కార్యాలయం ముట్టడి చేపట్టడంతో పాటు, ప్రజా ప్రతినిధులు,అధికారులు గ్రామాలలోని రాజకీయ నాయకులు, పెద్దలం దరినీ కలిసి రాతపూర్వకమైన అర్జీలు అందజేశారని అన్నారు. పారిశుధ్య కార్మికులు లేకపోతే గ్రామాలలో చెత్తాచెదారం పేరుకుపోయి అపరిశుభ్రత వాతావరణం నెలకొంటుందనే ఆందోళన సర్వత్రా వ్యక్తమైన నేపథ్యంలో ప్రభుత్వం, అధికారులు కార్మికులను జనవరి నుండి కొనసాగిస్తున్నట్లుగా తెలపటం సంతోషకరమని అన్నారు. కార్మికులకు నెలల తరబడి పెండింగ్ ఉన్న పీఎఫ్ సమస్యను కూడా చొరవ తీసుకొని వెంటనే పరిష్కారం చేయాలని, పెండింగ్ పీఎఫ్ వారి ఖాతాలలో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, కార్మికులందరికీ ఈఎస్ఐ కార్డులు అందజేయాలని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు వారికి అండగా సిఐటియు నిలబడుతుందని అన్నారు. సిఐటియు అఖిలభారత మహాసభల సందర్భంగా పదో తేదీన సిఐటియు పతాకాలను ఆవిష్కరణ చేయాలని కోరారు. ర్యాలీలో రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం కార్యదర్శి రాచూరి వేణు, నాయకులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, పేరం బాబురావు, సుఖవేణి, కొండమ్మ, శేషయ్య, జ్యోతి, మరియమ్మ, రామాంజనేయులు, రత్నకుమారి పాల్గొన్నారు.

ఉద్యోగుల్లో టెన్షన్

(మొదటిపేజీ తరువాయి)

మధ్యలో వెళ్లిపోతున్నారని ఇటీవల జిల్లా పరిషత్ సమావేశంలో పలువురు జెడ్పిటిసిలు ఫిర్యాదు చేశారు. తెనాలి ప్రభుత్వ ఆస్పత్రిలో కూడా బయోమెట్రిక్‌లో అక్రమాలకు పాల్పడిన ఇద్దరిని అధికారులు గుర్తించారు. గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో కూడా కొంత మంది వైద్యులు, సిబ్బంది బయోమెట్రిక్‌వేసి బయటకు వెళ్లిపోతుండటంపై ప్రభుత్వానికి ఫిర్యాదులు అందినట్టు తెలిసింది. ఈనేపథ్యంలో ఆస్పత్రులలో వైద్యులు, సిబ్బంది పనితీరుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి మొత్తం కార్యాలయాలపై నిఘా ఏర్పాటుచేసిందని కూడా ఉద్యోగ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అలాగే గ్రామ, వార్డు సచివాలయాల్లో కూడా కొంత మంది ఉద్యోగులు అటెండెన్స్ వేసి మధ్యలోనే ఇళ్లకు వెళ్లిపోతున్నారనే ఫిర్యాదులు కూడాఉన్నాయి. ఈపరిస్థితుల్లో ప్రభుత్వం ఏర్పాటుచేసిన నిఘా వ్యవస్థ వల్ల తమకు ఎటువంటి ఇబ్బందులు వస్తాయోనని కొంత మంది ఉద్యోగులు వాపోతున్నారు.

విద్యుత్ మీటర్లకు ప్రజాధనం వృధా

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

(మొదటిపేజీ తరువాయి)

ట్రస్ట్ నిర్మాణానికి దాతలు స్పందించాలని పిలుపునిచ్చారు. అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్పొరేటీకరణ విధానాలపై మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కమ్యూనిస్టులు అసెంబ్లీలోకి రావలసిన ఆవశ్యకత ఉందని ప్రజా సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం నుండి సాదించుకోవాల్సిన హక్కుల చర్చలకు కేంద్రంగా ఉండాల్సిన అసెంబ్లీని బూతులకు నిలయంగా వైసిపి టిడిపిలు లు మార్చాయని ఎద్దేవాచేశారు. ఆర్ఎస్ఎస్ ను నమ్ముకుని బిజెపికి ఓట్లు వేసిన ప్రతి ఒక్కరు చెప్పులతో కొట్టుకుంటున్నారని కార్పొరేట్ కంపెనీల యజమానులు వేతనాలు చెల్లించి సిబ్బంది చేత మోడీకి ప్రచారం చేయించారని ఈ నేపథ్యంలోనే మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటికరణ చేస్తున్నారని దుయ్యబట్టారు. నవరత్నాలు నగదు బదిలీ పథకాలు తప్ప చేసిందేమీ లేదని, ఆరు నెలల క్రితం వరకు పరిశీలిస్తే రాష్ట్ర వ్యాప్తంగా 8 శాతం మాత్రమే జగనన్న ఇల్లు నిర్మాణం పూర్తి చేశారని ప్రభుత్వం ఇస్తానన్న రూ 1.80 లక్షలలో రూ 30 వేలు ఉపాధి హామీ నిధులను వైసిపి అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో సంక్షోభం ఏర్పడకముందే శ్రీలంక పరిస్థితి ఒకసారి గుర్తు తెచ్చుకోవాలన్నారు. దేశ, రాష్ట్ర అభివద్ధికి ఎప్పటికైనా వామపక్షాల సిద్ధాంతాలే దిశా నిర్దేశం చూపుతాయన్నారు.

ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతూ మనువాదం రుద్దాలని చూస్తున్నారన్నారు. జీవో నెం.1 ప్రవేశపెట్టింది ఉల్లంఘించింది వైసిపియేనని చట్టంలో మినహాయింపు లేకుండా వైసీపీ సభలు ఎలా జరిపిందని ప్రశ్నించారు. జీవో నె.1 అనేది 5 కోట్ల ప్రజల సమస్యగా చూడాలని ఒక పార్టీని అణిచివేసేందుకు కాదని ఇది ప్రజా ఉద్యమాలకు ఎంతో నష్టమని దీనిపై ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేసే పోరాటాలకు సిపిఎం అండగా ఉంటుందన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి కష్ణయ్య మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. గుజరాత్ కు చెందిన అమూల్ కంపెనీకి రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న సహకార సంఘాలను ఎందుకు బలోపేతం చేయడం లేదని ప్రశ్నించారు. లక్షల కోట్ల అప్పులు కోసం ఎన్నో తిప్పలు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర రహదారులను, నీటిపారుదల ప్రాజెక్టులను జాతీయ బ్యాంకులో తాకట్టు పెట్టి రుణాలు తీసుకునేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. కార్యక్రమంలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, కామినేని రామారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, వై.రాధాకష్ణ,ఎస్.ఆంజనేయ నాయక్, జి రవిబాబు, సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, కామినేని రామారావు, జిల్లా కమిటీ సభ్యులు జి.విమల, డి శివకుమారి,జి.మల్లీశ్వరి, టి.పెద్దిరాజు, బండ్ల మహేష్, జి బాలకష్ణ,పి. మహేష్, కె హనుమంత రెడ్డి, సిపిఎం నరసరావుపేట పట్టణ కార్యదర్శి సిలార్ మసూద్,మహిళా సంఘం నాయకురాలు గద్దె ఉమశ్రీ, నాయకులు ఎస్ వెంకటేశ్వర రాజు, సూరిబాబు, బొల్లు శంకర్రావు, పిచ్చారావు, పొట్టి సూర్య ప్రకాష్ రావు, బొంకూరి వెంకటేశ్వర్లు, కొమ్ముల నాగేశ్వరరావు, పేరుబోయిన వెంకటేశ్వర్లు, తోకల కోటేశ్వరరావు పల్నాడు జిల్లా లోని సిపిఎం ముఖ్య నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు. ప్రజా నాట్యమండలి కళాకారుల ఆలపించిన విప్లవ గేయాలు ఎంతగానో అలరించాయి.

మైనార్టీలకు భద్రత కరువైంది

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతున్న ఆవాజ్ రాష్ట్ర కన్వీనర్ చిష్టి

కలిగిన ప్రజలు జీవిస్తున్న భారత దేశంలో మోడీ ప్రభుత్వం ఆదిపత్యం అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. ఆర్ఎస్ఎస్ సంస్థగానీ, సంస్థ సిద్ధాంతకర్తగానీ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎలాంటి పాత్ర లేదన్నారు. రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో లౌకిక వాదులు, ప్రజాస్వామ్య వాదులు రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్య అతిథిగా జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. సంపద కొందరి చేతుల్లో కేంద్రీకృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉందని, కానీ పాలకులు కార్పొరేట్లకు కొమ్ము కాస్తూ ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తున్నారన్నారు. ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు బిజెపి పథకం ప్రకారం మతోన్మాద విధానాలను అమలు చేస్తుందని అన్నారు. కోవిడ్ తెచ్చింది ముస్లింలని, ఆవుమాంసం తిన్నారని, హిజాబ్ ధరించారని, రకరకాల వివాదాలు సృష్టించి తప్పుడు ప్రచారాలతో వారిపై ద్వేషాన్ని పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేవారు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసే వారు దేశభక్తులుగా చలామణి అవుతున్నారని మండిపడ్డారు. నల్లధనం వెలికి తీస్తామని అధికారంలోకి వచ్చిన 8 ఏళ్లలో ఒక్కరూపాయి వెలికి తీశారా అని ప్రశ్నించారు. నిజమైన దేశద్రోహుల్ని ప్రజలే గుర్తించాలని కోరారు. సైద్ధాంతిక, సాసంస్కృతిక రంగంలో అందరం ఒకటనే భావనను విస్తృతంగా కల్పించాలని, బిజెపి విధానాలను తిప్పికొట్టాలని కోరారు.ఎం.ఎ.గపూర్ మాట్లాడుతూ లౌకిక వాదం పరిరక్షణ కేవలం మైనార్టీల సమస్య కాదని, ప్రజలందరి బాధ్యతని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 15 ప్రకారం పౌరులంతా సమామని, కానీ సమాజంలో మైనార్టీలను అసమానులుగా బిజెపి చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందన్నారు. రాజ్యాంగం పట్ల, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పట్ల, కనీసం జాతీయ జెండా పట్ల కూడా ఆర్ఎస్ఎస్‌కు, బిజెపి గౌరవం లేదన్నారు. అటువంటి పాలకులు ఏలుబడిలో దేశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం, లౌకిక వాదం పరిరక్షణకు విశాల ఐక్యవేదిక ద్వారా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బ్రైట్ హారిజన్ ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ చాంద్‌బాషా మాట్లాడుతూ మైనార్టీల హక్కుల కోసం, అభివృద్ధి కోసం లెఫ్ట్ కృషి ఆశాకిరణమని అభివర్ణించారు. ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చే తాయిలాల కోసం కుండా ముస్లింలు సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ముస్లిం ఐక్య వేదిక నాయకులు జియావూర్ రెహ్మాన్ మాట్లాడుతూ అన్ని మతాలు ఒకటే అనే భావను విస్తృతంగా పెంపొందించాలని సూచించారు. సదస్సులో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు కె.నళినీకాంత్, అవాజ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె.భాషా, ఎస్ఎకె జిలానీ ప్రసంగించారు.

ప్రశాంతంగా గ్రూపు-1 పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 సర్వీసెస్ కు పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఉదయం, సాయంత్రం రెండుపేపర్లకు పరీక్షలు జరిగాయి. మొత్తం 12,242 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా ఆదివారం ఉదయం జరిగిన పరీక్షలకు 8104 మంది, మధ్యాహ్నం జరిగిన పరీక్షకు 8063 మంది హాజరైనట్లు కలెక్టరు తెలిపారు. పరీక్షల నిర్వహణ నేపథ్యంలో గుంటూరు పట్టణం లోని పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. మొదటగా ఎసి లాకళాశాలలో ఉన్న పరీక్షా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. గుంటూరు పట్టణంలోని సాంబశివపేట లో ఉన్న గవర్నమెంట్ కాలేజ్ ఫర్ ఉమెన్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రాల పరిశీలనలో గుంటూరు పశ్చిమ మండల తాసిల్దార్ సాంబశివరావు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులు త్వరగా విచారించండి

హైకోర్టు న్యాయమూర్తి దుర్గా ప్రసాదరావు

ప్రజాశక్తి-గుంటూరులీగల్

పెండింగ్ కేసుల విచారణను త్వరగా పూర్తిచేయాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గా ప్రసాదరావు కోరారు. ఆదివారం జిల్లాలోని న్యాయమూర్తులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ వివిధ కోర్టుల్లో ఉన్న పెండింగ్ కేసుల విచారణను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అనంతరం న్యాయమూర్తులకు ఆయన సూచనలు చేశారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి. పార్ధసారథి, జిల్లా అదనపు న్యాయమూర్తులు వి.గోపాల కృష్ణారావు, వి.ఎ.ఎల్.సత్యవతి, జి.అర్చన, జి.రాంగోపాల్ పాల్గొన్నారు. అనంతరం దుర్గా ప్రసాదరావును ఘనంగా సన్మానించారు.

జస్టిస్ దుర్గా ప్రసాద్‌ను సన్మానిస్తున్న న్యాయమూర్తులు

ప్రత్యేక గది నిర్మాణానికి బార్ అసోసియేషన్ వినతి

గుంటూరు న్యాయవాదుల లైబ్రరీని విస్తరించేందుకు, కోర్టులోని టైపిస్టులకు ప్రత్యేక గది నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాలడుగు వెంకటేశ్వరరావు, బార్ కౌన్సిల్ సభ్యులు వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి, కృష్ణారెడ్డి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గా ప్రసాదరావుకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆదివారం జిల్లా కోర్టులో వినతిపత్రాన్ని అందించారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.

సుబ్బారావు ఆశయ సాధనకు కృషి చేయాలి

ప్రజాశక్తి- మంగళగిరి

మాట్లాడుతున్న విజయ్‌కుమార్

సుబ్బారావు ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఐఎంఎల్ కేంద్ర నాయకులు గుర్రం విజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం మంగళగిరి పట్టణానికి చెందిన సిపిఐ ఎంఎల్ నాయకులు జగ్గారపు సుబ్బారావు సంతాప సభ సిపిఐ ఎంఎల్ నాయకులు కే. ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ఆయన మాట్లాడుతూ మంగళగిరి ప్రాంతంలో సుబ్బారావు చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారానికి నిరంతరం పనిచేశారని, జీవితాంతం పోరాటాలు చేశారని అన్నారు.కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ నాయకులు కే కిషోర్ బాబు, యు నాగేశ్వరావు, కే కోటేశ్వరరావు, సిపిఎం సీనియర్ నాయకులు జె వ రాఘవులు, సిపిఐ నాయకులు కె. కాశయ్య, న్యూ డెమోక్రసీ నాయకులు ఎం. ప్రసాద్, టిడిపి, కాంగ్రెస్ నాయకులు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

శేకూరులో ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని శేకూరులో హెల్ప్ ఫౌండేషన్ (సత్తెనపల్లి), కామాక్షి ఐ కేర్ (చెరుకుపల్లి) సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. వైద్యశిబిరాన్ని సర్పంచ్ మాతంగి శ్యామల శ్యాంబాబు ప్రారంభించారు. 180 మందికి కంటి పరీక్షలు చేయగా, అందులో 99 మందికి శుక్లాల ఆపరేషన్ అవసరమని గుర్తించినట్లు డాక్టర్ వాసుదేవరావు తెలిపారు. కళ్లు పొడిబారటం, ఎరుపెక్కడం. దురదలు పెట్టడం, మండినట్లు అనిపించడం వంటి సమస్యలుంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.బుల్లిబాబు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సుబ్బారావు ఆశయ సాధనకు కృషి చేయండి

ప్రజాశక్తి-మంగళగిరి: ఇటీవల మృతి చెందిన మంగళగిరి పట్టణానికి చెందిన సిపిఐ ఎంఎల్ నాయకులు జగ్గారపు సుబ్బారావుసంతాప సభ ఆదివారం జరిగింది. సుబ్బారావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.సిపిఐఎంఎల్ నాయకులు కె.ఆదినారాయణ అధ్యక్షత వహించారు. ఈ సభలో సిపిఐ ఎం ఎల్ కేంద్ర నాయకులు గుర్రం విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ సుబ్బారావు చేనేత కార్మికుల సమస్యలు పరి ష్కారానికి నిరంతరం పనిచేశారని, జీవితాంతం పోరాటాలు చేశారని అన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారానికి ఎన లేని కృషి చేశారని కొనియాడారు. సిపిఐ ఎంఎల్ నాయకులు కె.కిషోర్‌బాబు, యు.నాగేశ్వరరావు, కె.కోటేశ్వరరావు, సిపిఎం సీనియర్ నాయకులు జె వి రాఘవులు, సిపిఐ నాయకులు కంచర్ల కాశయ్య, న్యూ డెమోక్రసీ నాయకులు ఎం.ప్రసాద్, టిడిపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బిఎస్ఎన్ఎల్ 2జి, 3జి సర్వీసులు ప్రారంభం

ప్రజాశక్తి-తెనాలి: చినరావూరు ప్రాంతంలో బిఎస్ఎన్ఎల్ 2జి, 3జి టవర్ ను ఈ నెల 6న. ప్రారంభించామని బిఎస్ఎన్ఎల్ జిల్లా జనరల్ మేనేజర్ ఎస్.శ్రీధర్ ఆదివారం తెలిపారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం రౌడీషీటర్లకు సిఐ శేషగిరిరావు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ నేర ప్రవృత్తిని వదిలిపెట్టి సమా జంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రజా జీవనానికి ఇబ్బందులు కలిగించకుండా సత్ప్రర్తనతో మెలగాలని సూచించారు. కుటుంబం, పిల్లల భవిష్యత్తు కోసమైనా మంచిగా జీవించాలని కోరారు. నిరంతరం రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంటుందని చెప్పారు. భూదాందాలు, సెటిల్‌మెంట్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండుగల సందర్భంగా కోడి పందేలు, ఇతర జూద క్రీడలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ పెంచాలి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

ఏపీఎస్ఆర్టీసీలో మూడు దశాబ్దాలుగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యో గులకు పెన్షన్ పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం గుంటూరు రీజియన్ అడ్వైజర్ సభ్యులు రావిపాటి ఆంజనేయులు అన్నారు. ఆదివారం పొన్నూరు పట్టణంలోని వెంకట సీతారామ కళ్యాణ మండపంలో జరిగిన ఆర్టీసీ రిటైర్డ్ ఎం ప్లాయిస్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి పొన్నూరు డిపో కమిటీ అధ్యక్షుడు పి .కోటేశ్వర రావు అధ్యక్షత వహించారు. రావి పాటి మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ విస్తరణ అభివద్ధికి నిరంతరం పనిచేసి తమ శక్తి ని ధారపోసి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు నేడు2వేలు, 3 ,వేలతో తమ శేష జీవితం గడపాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వం కనీసం రూ.10 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెనాలి డిపో కార్యదర్శి బాబురావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చే పెన్షన్ కంటే తక్కువ పెన్షన్‌తో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సభలో అసోసియేషన్ నాయకులు మురళి, ప్రసాద్, కె.వి రాధా రంజన్ ఏఐటీయూసీ నాయకులు ఆరేటి రామారావు మాట్లాడారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-మంగళగిరి

స్థానిక సికే గర్ల్స్ హైస్కూల్లో 1984-85 సం వత్సరంలో 10వ తరగతి చది విన విద్యార్థినిల సమ్మేళనం ఆదివారం వైష్ణవి కళ్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయుని రమాదేవి, స్వర్ణలత, సత్య లత, హై స్కూల్ కరస్పాండెంట్ జే పాండు రంగారావులను సన్మానించారు. పూర్వ విద్యార్థులుకె.ఉమా మహేశ్వరి, యు.తనుజ పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 41/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD. Macherla Branch Represented by its, Legal Officer.
.... Disputant
A N D
MARIABOMBINA KANTHA & Other
.... Opponents

To
1. MARIABOMBINA KANTHA, D/o. Raj, aged about: 48years, Occ: Staff Nurse, R/o. 16-242, CIVIL HOSPITAL KYATARS,MIRYALAGUDA, NALGONDA, TELANGANA.
2. NANIKESWARI RAYULA, W/o.KRISHNAIAH R, aged about 36 years, Occ: Staff Nurse, R/o. 4-10-667/CS/1, SIDDARTHA COLONY, DVK ROAD NEAR CHINNA CHURCH, NALGONDA, TELANGANA.
3. MALLIKHARJUNA RAO ANNAPUREDDY, S/o.PTICHAIAH A, aged about 25 years, Occ: Collction Incharge In Kapil, R/o. 4-38/1, DAMMARA STREET, RENTACHINTALA PO, RENTACHINTALA MD GUNTUR DT, ANDHRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 21-01-2023.

Hence, you are hereby informed to appear before this court on 21-01-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 01.01.2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 30/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD. Macherla Branch Represented by its, Legal Officer.
.... Disputant
A N D
PITCHAIAH VEMULA & Other
.... Opponents

To
1. PITCHAIAH VEMULA, S/o. Kanakaiah, aged about: 53years, Occ: Business, R/o. SRILAKSHMI RICE MILL, PALUVAI PO,RENTACHINTHALA MD, GUNTUR DT,ANDHRA PRADESH.
2. RAMA KRISHNA PULA, S/o.PULA VENKATA RAMAIAH PULA, aged about 34 years, Occ: AO, R/o. 14-2-332, SRISAILAM ROAD,RIND ROAD,OPP: MDO OFFICE, MACHERLA POST AND MANDAL, ANDRA PRADESH.
3. VENKATESWARLU JINKALA, S/o.NARASIMHULU JINKALA, aged about 41 years, Occ: Branch Manager, R/o. 14-2-245, SANTHI NAGAR, MACHERLA, GUNTUR,ANDRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 21-01-2023.

Hence, you are hereby informed to appear before this court on 21-01-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 01.01.2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 20/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD. Macherla Branch Represented by its, Legal Officer.
.... Disputant
A N D
NAGU SHAIK & Other
.... Opponents

To
1. NAGU SHAIK, S/o. Babu, aged about: 30years, Occ: Business, R/o. 3-58, SAI BABA HOTEL V.P.SOUTH, NAGARJUNA SAGAR, GUNTUR DT.
2. JANI BASHA SHAIK, S/o.MASTAN VALI SK, aged about 36 years, Occ: Medical Officer PHC, R/o. VIJAYAPURI SOUTH ,NAJARJUNA SAGAR, NELLIKAL , NALAGONDA DIST,T.G.
3. VENAKATA MURALI NEELAPU, S/o.BASWASWARA REDDY N, aged about 32 years, Occ: Natco Pharma Lid Officer, R/o.AMBEDKAR STATUE, VIJAYAPURI SOUTH, NAGARJUNA SAGAR, GUNTUR DIST,ANDHRA PRADESH.
4. KHALILULLAH SHAIK, S/o.JANI SK, aged about 43 years, Occ: RTC Conductor, R/o. 19-6, KALAKALUR, GUNTUR DIST,ANDHRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 21-01-2023.

Hence, you are hereby informed to appear before this court on 21-01-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 01.01.2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 21/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD. Macherla Branch Represented by its, Legal Officer.
.... Disputant
A N D
NAGESWARARAO PAGIDIPALLI & Other
.... Opponents

To
1. NAGESWARARAO PAGIDIPALLI, S/o. Adinarayana, aged about: 40years, Occ: RTC Conductor, R/o.OBULESUNIPALLE, DURGI, GUNTUR,ANDHRA PRADESH.
2. VENKATESWARLU TIRUMALASETTY, S/o.NARASIMHA RAO T, aged about 37 years, Occ: RTC Conductor, R/o. 3-132, NAKARIKALLU, GUNTUR, ANDHRA PRADESH.
3. NAGU NAIK JARAPALA, S/o.RAMACHANDRA NAIK J, aged about 40 years, Occ: RTC Driver, R/o. 9-198, SUGALI COLONY, GUTTIKONDA, GUN TUR, ANDHRA PRADESH.
4. SREENU NARRA, S/o.KOTAIAH N, aged about 41 years, Occ: RTC Conductor, R/o. 14-2-809/11, ROOPLINE 7THWARD, MACHERLA, GUNTUR, ANDHRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 21-01-2023.

Hence, you are hereby informed to appear before this court on 21-01-2023. at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 01.01.2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 28/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD. Macherla Branch Represented by its, Legal Officer.
.... Disputant
A N D
MEENA KUMARI THADAMALLA & Other
.... Opponents

To
1. MEENA KUMARI THADAMALLA, W/o. Bala Krishna, aged about: 53years, Occ: Sweeper, R/o. C/38, PYLON COLONY NAGARJUNASAGAR, PEDAVOORA MD, NALGONDA DT,TELANGANA.
2. HARON RAO JONNALA GADDA, S/o.IRMIYA JONNALA GADDA, aged about 29 years, Occ: Spf Constable, R/o. 1-133, MILK CENTER BAZAR, KOMERAPODI,SATTENAPALLI, GUNTUR DIST,ANDHRA PRADESH.
3. KUTUBUDDIN MOHAMMAD, S/o.KHAJA MOHIDDIN MOHAMMAD, aged about 54 years, Occ: Filed Asst Health Officer, R/o.H/543 , HILL COLONY, N.SAGAR NALGONDA, T.G.
4. HUSSAIN BANDARU, S/o.SAMELU BANDARU, aged about 46 years, Occ: Sweeper, R/o. E/29, NAGARJUNA SAGAR,MACERLA, GUNTUR DIST, A.P.
5. KAMALAKAR THADAMALLA, S/o.BALA KRIHNA T, aged about 29 years, Occ: Pvt Helper, R/o. 3/38 PYLON COLONY, PEDDAVURA MD , NALAGONDA DIST, ANDHRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 21-01-2023.

Hence, you are hereby informed to appear before this court on 21-01-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 01.01.2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 9/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD. Macherla Branch Represented by its, Legal Officer.
.... Disputant
A N D
SRINIVASARAO RANGA & Other
.... Opponents

To
1. SRINIVASARAO RANGA, S/o. Chennakesava Rao, aged about: 44years, Occ: Business, R/o. 11-3-148, RAMATAKIESLANE, MACHERLA, GUNTUR,ANDHRA PRADESH.
2. BABU RAO SIRIGINEEDI, S/o.RAMA KRISHNA S, aged about 40 years, Occ: Engineer In KCP Cement, R/o. 5-137/2, RELANGIIRARVARAM, GUMMAMPADU, W.GODAWARI,ANDHRA PRADESH.
3. RAVINDRA BABU LOKAM, S/o.APPAIAH L, aged about 31 years, Occ: Teacher, R/o. 1-25, NEAR BRIDGE, VEDASWARAM,GUNTUR DIST, ANDHRA PRADESH.
4. RAGHAVENDRA RAO DOGUPARTHI, S/o.PURNA CHANDRA RAO D, aged about 34 years, Occ: Chemist, R/o. E/102, KCP NEW COLONY, MACHARLA, GUNTUR DIST,ANDHRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 21-01-2023.

Hence, you are hereby informed to appear before this court on 21-01-2023. at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date:01.01.2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 25/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT. LTD. Macherla Branch Represented by its, Legal Officer.
.... Disputant
A N D
SEETHA RAMA SASTRY SAGI & Other
.... Opponents

To
1. SEETHA RAMA SASTRY SAGI, S/o. Satyanarayana, aged about: 55years, Occ: Senior Asst, R/o. RIGHT BANK V.P.SOUTH PO, MACHERLA MD, GUNTUR DT,ANDHRA PRADESH.
2. VENKATAMMA ANANTHA, W/o.KRISHNA K, aged about 53 years, Occ: Senior Asst, R/o. 5-59., MARUTHI NAGAR,THATTLE ANNARAM NAGAR, HYATH NAGAR, RANGA REDDY DT., T.G.
3. VENKATESH CHENNA, S/o.APPANNA CH, aged about 26 years, Occ: Appanna, R/o. 5-50, CHAPALU UPPADA,, BHEEMUNI PATNAM,VISAKAPATNAM, VIZAG DT,A.P.
4. KRISHNA MOHAN SENADHIPATYAM, S/o.VENKATA CHARY S, aged about 53 years, Occ: Record Asst, R/o. A/1-C, NEAR,FILTER HOUSE, VIJAYAPURI,SOUTH, GUNTUR DIST.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 21-01-2023.

Hence, you are hereby informed to appear before this court on 21-01-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 01.01.2023

స్టీఫెన్ హాకింగ్ జయంతి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఖగోళ శాస్త్రవేత్త స్టీఫెన్ విలియం హాకింగ్ జయంతి కార్యక్రమం స్థానిక సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా సాహితీ విమర్శకులు డా.పి.వి.సుబ్బారావు పాల్గొని మాట్లాడారు. ఇందులో భాగంగా ప్రముఖ బాల సాహితీవేత్త, జన విజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షులు దార్ల బుజ్జిబాబు రాసిన స్టీఫెన్ హాకింగ్ జీవిత చరిత్ర 'కాలయోధుడు' పుస్తకంను ఆవిష్కరించారు. అలాగే, ప్రముఖ దంత వైద్యులు డా.పేర్ని కృష్ణ మోహన్, దంతాలపై అవగాహన కల్పించారు. ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించారు. భామా ఫ్యాషన్స్ అధినేత కొంజేటి వెంకటరత్నం దంపతులు హాస్టల్ గ్రంథాలయానికి 40 రకాల జన విజ్ఞాన వేదిక ప్రచురణల పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో జెవివి ట్రెజరర్ ఎ.గురులింగం, వార్డెన్ కోట రాజబాబు పాల్గొన్నారు.

పదవీవిరమణ సత్కారం

ప్రజాశక్తి-అమరావతి

మండల కేంద్రమైన అమరావతిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో 23 సంవత్సరాలుగా ప్రధానా చార్యునిగా పని చేసిన శివపార్వతి పదవీ విరమణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రధా నోపాధ్యాయురాలిగా ఆమె చేసిన సేవలను పాఠశాల సభ్యులు, విద్యా భారతి అధికారులు కొనియాడారు. సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణతో పాటు సేవా భావంతో ఇంతకాలం పని చేయటం చాలా గొప్ప విషయమని సరస్వతి విద్యాపీఠం గుంటూరు విభాగ అధ్యక్షులు వనమా పూర్ణ చంద్రరావు ప్రశంసించారు. కార్యక్రమంలోపాఠశాల సమితి అధ్యక్షులు పులిపాటి వెంకట పవన్ కుమార్, పాఠశాల అధ్యక్షులు శనగవరపు రామ్మోహన్ శర్మ, పాఠశాల కార్యదర్శి కౌశిక వివిఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

12న ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

సంక్రాంతి పండుగను పుర స్కరించుకుని నియోజక వర్గ స్థాయిలో ముగ్గుల పోటీలను నిర్వ హించ నున్న ట్లు జ్ఞానేశ్వర ఫౌండే షన్ అధినేత జాన్ సైదా తెలిపారు. ఈ సందర్భంగా స్థాని క అడ్డరోడ్డు వద్దగల కార్యాలయంలో ఆదివారం విలేకరులతో ఆయన మాట్లా డారు. ఈ నెల 12వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు ఆర్వీఎస్ సీవిఎస్ హై స్కూల్ గ్రౌండ్ లో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించనున్నట్లు చెప్పారు.

బతుకు 'బండి' నడవట్లేదు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

బాడుగలు లేకపోవడం, ఒకవేళ ఉన్నా గిట్టుబాటు కాకపోతుండటంతో లారీలను నడపలేని పరిస్థితి ఉందని చిలకలూరిపేట పట్టణంలోని వాటి యజమానులు వాపోతున్నారు. దీనికితోడు పెరుగుతున్న డీజిల్ ధరలు, ఫైనాన్స్ కిస్తీలు, పన్నులు, లారీలకు సంబంధించిన ఇతరత్ర ఖర్చులు, పెరిగిన ఇన్సూరెన్స్, టోల్గేట్ ఫీజులు ఇవన్నీ కలిపి తడిసిమోపెడవుతున్నాయని, అప్పులపాలవుతున్నామని అంటున్నారు. కరోనా తరువాత తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉండటం వలన క్లీనర్ లేకుండానే ప్రస్తుతం లారీలను నడపాల్సి వస్తోందని చెప్పారు. అంతేకాకుండా డ్రైవ ర్లకు జీతాలు ఇవ్వలేక కొంత మంది యజమానులు తామే తమ లారీకి డ్రైవర్‌గా వెళుతున్నారు. గతంలో పట్టణం లో సుమారు వెయ్యి లారీ ల వరకు ఉండేవి. ప్రస్తుతం ఆ సంఖ్య మూడు వందలకు పడి పోయిందంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసు కోవచ్చు. ప్రస్తుత పరిస్థితు ల్లో ప్రభుత్వం తమను ఆదు కోకపోతే కోలుకోలేమని యజమానులు చెబుతున్నారు.

బాడుగల ధరలు తగ్గిపోయాయి

స్థానిక లారీ యజమాని, యూని యన్ నాయకులు డేగల శ్రీనివాసరావు మాట్లా డుతూ డ్రైవర్‌కు జీతాలే కాక అద నంగా బాడుగలో 11 శాతం కమిషన్ ఇస్తు న్నా మన్నారు. దీంతో యజ మానులకు గిట్టుబాటు కాక ఒకటి, రెండు లారీలు ఉన్న ఓనర్లు వారి లారీలకు వారే డ్రైవ ర్లుగా వెళ్లాల్సి వస్తోందంటున్నారు. పన్ను లు, ఖర్చులు కలుపుకొని ప్రతి లారీ యజ మాని అప్పులతో జీవనం కొనసాగించాల్సి వస్తోందన్నారు. పెరుగుతున్న డీజిల్ ధరలకు అను గుణంగా బాడుగల రేట్లు పెరగక పోగా తగ్గాయని చెప్పారు. ప్రభుత్వం స్పందించి లారీ లకు సబ్సి డిపై డీజిల్, ఆటో మొబైల్ వస్తు వులు, టైర్లు ఇవ్వాలని కోరారు. బీమా రేట్లు కూడా పెరిగాయని ఈ డబ్బులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లించాలని డిమాండ్ చేశారు.

వడ్డీ లేని బ్యాంకు రుణాలు ఇప్పించండి

ఒక్కొక్క లారీ యజమానికి సుమా రుగా రెండు నుంచి మూడు లక్షల రూపాయల వరకు కరోనా సమయంలో అప్పులు చేయాల్సి వచ్చిందని లారీ యజమాని బలరాం అన్నారు. ఆ అప్పులు ఇంతవరకు తీర్చలేకపోయా మంటున్నారు. ప్రభుత్వం ఎలాంటి సబ్సిడీలు ఇవ్వకపోగా గ్రీన్ టాక్స్ రూపంలో అద నంగా లారీ యజమానుల వద్ద నుంచి వసూలు చేస్తోందన్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు లారీ యజ మానుల గురించి ఒక పర్యాయం ఆలోచన చేయాలని, వడ్డీ లేని బ్యాంకు రుణాలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఆవిధంగా లారీ యజమానులు కొంతలోకొంత తేరుకుంటారని అభిప్రాయపడ్డారు. గ్రీన్ ట్యాక్స్ ని ఎత్తివేయాలని, ప్రతి లారీ యజ మానికి గుర్తింపు కార్డు ఇవ్వాలని, డీజిల్‌పై సబ్సి డి ఇవ్వాలని కోరారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఫణిదంలో మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర, మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు ప్రారంభించారు. ఉయ్యూరు రోటరీ కంటి ఆసుపత్రి వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.సుమారు 650 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవ సర మైన వారికి మందులు పంపిణీ చేశారు. మాగులూరి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న టిడిపి నాయకుడు నక్కా ఆనందబాబు

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

క్రీడలు వలన స్నేహభావం పెంపొందుతుందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు అన్నారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని మండలంలోని అబ్బూరులో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఆనందబాబు. మాట్లాడుతూ తెలుగుదేశం హయాంలో సంక్రాంతి సందర్భంగా ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తే, వైసిపి నేతలు కోడిపందేలు, పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు మన్నెం శివనాగమల్లేశ్వరావు, టిడిపి నేతలు. గ్రామస్తులు పాల్గొన్నారు.

కంభంపాడులో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి-నూజెండ్ల

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని కంభంపాడులో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుందని కార్య నిర్వాహకులు వెన్నుకృష్ణ ఆదివారం తెలిపారు. 2023 నూతన సంవత్సరం, సంక్రాంతి పం డుగ సందర్భంగా కంభంపాడు ఛాంపియన్ షిప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు చెప్పారు. గత రెండేళ్లుగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని, అదేవిధంగా ఈ ఏడాది కూడా ఈ టోర్నమెంట్ నిర్వహించనున్నామన్నారు. జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో 32 జట్టులు పాల్గొంటాయని, ఈ పోటీల్లో గెలుపొందిన జట్టులకు బహుమతులు అందించనున్నట్లు చెప్పారు. మొదటి బహుమతి (రూ.20,116), షీల్డ్ కప్, రెండవ బహుమతి (రూ.14,116) , షిల్డ్ కప్, మూడవ బహుమతి (రూ.8,116), షీల్డ్ కప్,మ్యాన్ ఆఫ్ ది సిరీస్ బహుమతి (రూ.3,000) ఇస్తామని వివరించారు.

'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కునారిల్లుతోంది'

ప్రజాశక్తి-సత్తెనపల్లి

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కునారిల్లుతోందని ఎపి పరిరక్షణ సమితి సభ్యులు మెలికపూడి శ్రీనివాసరావు విమర్శించారు. ఆదివారం స్థానిక కాకతీయ కళ్యాణ మండపంలో సత్తెనపల్లి అభ్యుదయ రాజకీయ చైతన్య వేదిక ఆధ్వర్యంలో 'ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక రాజకీయ పరిస్థితులు-చంద్రబాబు పాలన ఆవశ్యకత'అనే అంశంపై సదస్సు జరిగింది. అమరావతి జేఏసీ సత్తెనపల్లి పట్టణ కన్వీనర్ గన్నమనేని శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. చంద్ర బాబు పాల నతో మాత్రమే తిరిగి రాష్ట్రంలో ఆర్థిక,రాజకీయ, సామా జిక స్వావలంబన పునరుత్తేజితం కాగలవని శ్రీనివాసరావు ఉద్ఘాటించారు. మరో ముఖ్య అతిధి, మాజీ శాసనమండలి సభ్యులు ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ తిరిగి అధికారంలోకి చంద్రబాబు రాకుంటే రాష్ట్రం మరింత అధోగతి పాలవుతుందని విమర్శించారు.ఆర్థిక నిపు ణులు నేతి మహేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లెక్కలు చెప్పలేని పరిస్థితిలో ఉందన్నారు. అమరావతి జేఏసీ మహిళా కన్వీనర్ మన్నవ శారదా దేవిమాట్లాడుతూ రాష్ట్రంలో కానీ రాజధానిలో కానీ ఏమి అభివృద్ధి చేశామో చెప్పలేని నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు. అన్నా సుమన్ , కౌన్సిలర్లు మేరీ గ్రేస్, కొత్త రామకృష్ణ ,ఎల్ రవి , తోట అంబిక, పీలా సాంబశివ రావు, జోరీగ శ్రీనివాసరావు , గద్దె మురహరిరావు , పోట్ల ఆంజనేయులు, సిరికొండ రాజు, మొక్కపాటి రామచంద్ర రావు , గద్దె రామకృష్ణ , గొల్లపల్లి వీరాంజనేయులు, పొన్నెం వెంకటేశ్వర్లు , ఎం. వెంకట్రామయ్య,జి.వెంకటరావు, జి.శ్రీనివాసరావు, మల్లయ్య, దుర్గ, విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.

నిరసనలో పాల్గొన్న సిఐటియు నాయకులు

జిఒ 1 అప్రజాస్వామికం

ప్రజాశక్తి-గుంటూరు

జిఒ 1ని రద్దు చేయాలని కోరుతూ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాతగుంటూరులోని సిఐటియు కార్యాలయం నుండి ఎన్‌టిఆర్ విగ్రహం వరకూ ఆదివారం నిరసన ప్రదర్శన నిర్వహిచారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కును, ప్రజల భావప్రకటన స్వేచ్ఛను హరించే విధంగా తెచ్చిన జిఒ 1ని తక్ష ణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించటం చేతకాని ప్రభుత్వం, ప్రజల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ విధానాలను కార్మికులు, రైతులు, ఉద్యోగులు, ప్రజలు ఐక్యంగా పోరాడి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. జనవరి 10న జిఒ 1ని రద్దు చేయాలని, అన్ని మండల కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు బి.లక్ష్మణరావు, ఎస్ఎస్ చంగయ్య, యన్.రమేష్, ఉపాధ్యక్షులు హుస్సేన్ వలి, దీప్తి, విజయకుమారి, గాంధీ రామ్మోనరావు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

తుళ్లూరులో జీవో ప్రతులను దగ్ధం చేస్తున్న సిఐటియు నాయకులు

జీవో 1 ప్రతుల దగ్ధం

ప్రజాశక్తి - తుళ్లూరు

జీవో నంబర్ 1ని ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక లైబ్రరీ సెంటర్ వద్ద సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జీవో ప్రతులను ఆదివారం రాత్రి దగ్ధం చేశారు. సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష,కార్యదర్శి ఎం రవి,ఎం భాగ్య రాజు మాట్లాడుతూ,150 సంవత్సరాల క్రితం బ్రిటిష్ ప్రభుత్వ అనుసరించిన విధానాలను రాష్ట్ర ముఖ్యమంత్రి అవలంబిస్తున్నారని ఎద్దేవా చేశారు. కార్మికుల హక్కులను కాలరాసే జీవో నంబర్ 1 రద్దు చేయాలని, లేని పక్షంలో ఆందోళనలు ఉధతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు రాజధాని డివిజన్ నాయకులు వి వెంకటేశ్వర్లు,పి బాబు, కోటి పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ ప్రిపరేటరీ పరీక్షలు తనిఖీ

ప్రజాశక్తి-గుంటూరు: స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని ప్రభు త్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఓపెన్ స్కూల్ ప్రిపరేటరీ పరీక్షల తీరును ఓపెన్ స్కూల్ స్టేట్ కోఆర్డినేటర్ ఇన్నారెడ్డి ఆదివారం

పరిశీలించారు. ఈ సందర్భంగా ఓపెన్ స్కూల్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆయన పలు సూచనలు చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరు సంతృప్తికరంగా ఉందని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు అబ్దుల్ కలాం, మహమ్మద్ ఆరిఫ్ బేగ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఆంక్షలు లేకుండా వర్తింపజేయాలి

కుంచనపల్లిలో సంక్షేమ పథకాలపై సిపిఎం సర్వే

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలలో భాగంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికీ ఆంక్షలు లేకుండా అందజేయాలని సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం ఎంటీఎంసీ పరిధిలోని కుంచనపల్లిలో సిపిఎం నాయకులు సంక్షేమ పథకాలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక, చిన్నచిన్న కారణాలతో సంక్షేమ పథకాలు విషయంతో కోత పెట్టేందుకు ఆంక్షలు విధించటం సరైన పద్ధతి కాదన్నారు. ప్రధానంగా దళితపేటలలో విద్యుత్ వాడకం 300 యూనిట్లు దాటిందని, ఒకే ఇంటిపై మరొక రేకుల గదిని నిర్మించుకున్న పేదలకు వెయ్యి చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మాణం చేశారంటూ సామాజిక పింఛన్లు ఆపేయడం అన్యాయమన్నారు. ఉండటానికి ఇళ్ల స్థలం లేక పేదలు ఇబ్బందులు పడుతున్నారని, సంక్షేమ పథకాలలో భాగంగా ఇళ్ల స్థలాలు కూడా అర్హులకు ఇవ్వాలని , కోతలు విధించకుండా వివిధ రకాల పింఛన్‌దారులకు యథావిధిగా వాటిని ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్వేలో సిపిఎం కుంచనపల్లి గ్రామ శాఖ కార్యదర్శులు అమ్మిశెట్టి రంగారావు, కాజా వెంకటేశ్వరరావు, కాజా శ్రీనివాసరావు, చుక్క మస్తాన్, కాజా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంటిఎంసి పరిధిలోని మెల్లంపూడిలో ఉన్న రీడింగ్ రూమ్ ని యథావిధిగా కొనసాగించాలని సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం మెల్లంపూడి లోని రీడింగ్ రూమ్ ని సిపిఎం నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. గత కొన్నేళ్ళుగా రీడింగ్ రూమ్ ని స్థానిక రేషన్ డీలర్ బియ్యపు బస్తాలతో స్టాక్ ఉంచారని, దళిత వాడ ప్రజలకు విజ్ఞానం అందించే రీడింగ్ రూమ్ ని ఆక్రమించుకున్నారని సిపిఎం నాయకులు వెంకటరెడ్డికి స్థానికులు తెలిపారు. దళితవాడకు చెందిన తుమ్మపూడి విజయ్ కుమార్ గుంటూరు స్పందన కార్యాలయంలో రీడింగ్ రూమ్ కొనసాగించాలని అర్జీ ఇచ్చిన సందర్భంలో స్పందించిన గ్రామ సచివాలయ అధికారి ఎం ఎల్ వి ప్రసాద్ శనివారం గ్రామంలోని రీడింగ్ రూమ్ పరిశీలించి, నిల్వ ఉంచిన రేషన్ బస్తాలను తొలగించారు. రీడింగ్ రూమ్ యథావిధిగా కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కంచర్ల జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

మెల్లంపూడి రీడింగ్ రూమ్‌ని యథావిధిగా కొనసాగించాలి

తాడేపల్లి మండలం గుండిమెడలో సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకర్ తదితరులు

ముగ్గుల పోటీల విజేతలతో ఎమ్మెల్యే శివకుమార్

అలరించిన రంగవల్లులు

ప్రజాశక్తి-తెనాలి

సంక్రాంతి వేడుకలకు చిహ్నంగా మహిళలు తీర్చి దిద్దిన రంగవల్లులు ఎంతో ఆహ్లాదకరంగా ఉన్నాయని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రశంసించారు. .స్థానిక బోసు రోడ్డు లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి సేవాదళ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో137 మంది మహిళలు పాల్గొని రంగ వల్లులు తీర్చిదిద్దారు. ముగ్గుల పోటీల విజేతలకు, పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతి ప్రదానం చేశారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-మంగళగిరి

విటిజెఎం అండ్ ఐ వి టి ఆర్ డిగ్రీ కళాశాల1994-97 బీకాం చదివిన పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆదివారం కళాశాల ఆడిటోరియంలో సిల్వర్ జూబ్లీ రీ యూనియన్ కార్యక్రమం నిర్వహించారు. దేశంలో వివిధ ప్రాంతాలలో వివిధ రాష్ట్రాలలో స్థిరపడ్డ అనేకమంది విద్యార్థిని విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత తిరిగి కలిసి అలనాటి మధుర స్మతులను తలచుకుంటూ ఆనందోత్సహాల మధ్య పండగ వాతావరణం లో రీ యూనియన్ నిర్వహించుకున్నారు

'దోస్త్' ఆధ్వర్యంలో 10 నుండి సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-దుగ్గిరాల

గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరినీ కలుపుకోవడానికి దుగ్గిరాల నంబర్ వన్ సేవా ట్రస్ట్ దోస్త్ ఏర్పాటు చేయడం జరిగిందని దాని సభ్యులు గద్దె వాసు అన్నారు. స్థానిక క్రొత్త రఘు రామయ్య స్మారక డిగ్రీ కళాశాలలో ఆదివారం దోస్త్ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు సంక్రాంతి సంబరాలు నిర్వ హిం చనున్న నేపథ్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాలు,వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు నిర్వహించేందుకు అందరూ సహకారమందిం చాలని కోరారు. మరో సభ్యులు వల్లూరు నరసింహారావు మాట్లాడుతూ కేన్సర్ స్క్రీనింగ్ గుండె జబ్బులకు సంబంధించిన వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 10న స్థానిక జంపాల వారి కల్యాణ మండపంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నామన్నారు. మరో సభ్యులు గూడూరు వెంకటరావు మాట్లాడుతూ గ్రామంలోని అన్ని సామాజిక వర్గాల వారిని కలుపుకుని వారి అవసరా లను తీర్చేందుకు కృషి చేయాలని సూచించారు. స్థానిక దళితవాడకు చెందిన యువకుడు నక్క చిరంజీవి మాట్లాడుతూ పేదలకు దోస్త్ సమస్త ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి మంచి అవకాశం కల్పిస్తోందన్నారు. మాజీ సర్పంచ్ జంపాల వెంకట కృష్ణారావు మాట్లాడుతూ సమ స్తకు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటా యన్నారు. సమావేశంలో ఎన్నారై జంపాల సుబ్బారావు జం పాల నరేంద్ర, జంపాల శివకృష్ణ ,జంపాల లక్ష్మయ్య, కొం గర సుధీర్, షేక్ బాషా, సయ్యద్ కరీములా, కొండపనేని రవీంద్ర, గద్దె రవీంద్ర, కోనంగి కృష్ణ, పర్వతనేని హర్ష, వీరంకి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

జిఎంసికి సిటిజన్ పర్సప్షన్ సర్వేలో 6వ స్థానం

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర ప్రభుత్వ సిటిజన్ పర్సప్షన్ సర్వేలో గుంటూరు నగరపాలక సంస్థ రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో, జాతీయ స్థాయిలో 6వ స్థానంలో నిలవడం గుంటూరు నగరానికి గర్వకారణమని నగర కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు.ఇందులో భాగస్వాములైన నగర ప్రజలు, సచివాలయ కార్యదర్శులకు, సిబ్బందికి ఆమె ప్రత్యేక అభినందనలు తెలిపారు. నగర అభివద్ధి, మౌలిక వసతులు, ఇతర అంశాలపై కేంద్ర ప్రభుత్వం సిటిజన్ పర్సప్షన్ సర్వే చేపడుతుందన్నారు. సర్వేలో దేశంలోని ప్రధాన నగరాలతో పోటీ పడి గుంటూరు నగరం జాతీయ స్థాయిలో 6వ స్థానంలో, రాష్ట్ర స్థాయిలో తొలి స్థానంలో నిలిచిందని తెలిపారు. సర్వేలో నగరానికి మంచి ర్యాంక్ రావడం ద్వారా నగరంలో పలు అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం నుండి ప్రత్యేకంగా నిధులు మంజూరు అయ్యే అవకాశం ఉందన్నారు. .

రాష్ట్ర ప్రైవేటు జూనియర్ కళాశాల యాజమాన్య సంఘం అధ్యక్షులుగా వివి ప్రసాద్

ప్రజాశక్తి-మంగళగిరి

రాష్ట్ర ప్రైవేట్ జూనియర్ కళాశాల యాజమాన్య సంఘం అధ్యక్షులుగా వివి ప్రసాద్ ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక మార్కండేయ కళ్యాణ మండపంలో మహాసభ జరిగింది. ఈ సభలో రాష్ట్ర నలుమూలల నుండి ప్రతినిధులు పాల్గొని జూనియర్ కళాశాల యాజమాన్యం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించారు. మహాసభలో పలు తీర్మాలను ఆమోదించినట్లుగా ప్రసాద్ తెలిపారు. అనం తరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

ఉత్సాహంగా సంక్రాంతి ఆటల పోటీలు

ప్రజాశక్తి-తాడేపల్లి: పట్టణంలోని సుందరయ్య నగర్‌లో ఆదివారం అత్యంత ఉత్సాహంగా ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి. ఐదు సంవత్సరాల బాలబాలికల నుంచి 60 సంవత్సరాల వరకు సిట ిజన్స్ వరకు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కన బర్చారు. పోటీలను తాడేపల్లి పట్టణ వైసిపి అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అనేక సం వత్సరాలుగా ఆనవాయితీగా ఈ ప్రాంతంలో ఆటల పోటీలు జరుపుకోవడం మంచి పరిణామమన్నారు. భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలకు తన సహాయ సహకారాలు ఉం టాయని వెల్లడించారు. సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గా రావు మాట్లాడుతూ మండ లానికి ఓ క్రీడా కేంద్రం ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నారు. సిపిఎం సీని యర్ నాయకులు

జొన్నా శివశంకరరావు మాట్లా డుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోటీలు నిర్వ హించడం అభినందనీయమన్నారు. క్రీడా స్ఫూర్తి తో ఐక్యంగా ఈ పోటీల్లో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎడిటర్ ఎస్.వెంక ట్రావు, సిహెచ్.భుజంగరావు, ఆర్‌వి రాఘవయ్య, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు కొట్టె కరుణాకరరావు, వైసిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు సిహెచ్. దుర్గారావు, ఎస్.ముత్యాలరావు, పి.గిరిజ, సుధ, కె.ఉషారాణి, జ్యోతి, చిన్ని, భాగ్యలక్ష్మి, గోవిందమ్మ, సంఘవి, శేఖర్, సాయి, ఫణి, గోవింద్, వినోద్, రామచంద్రరావు, బి. రామారావు, కె.ప్రభాకర్, కొండబాబు పాల్గొన్నారు.

కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రజానాట్యమండలి సభ్యులు , చదలవాడ

ప్రజా గొంతుక ప్రజా నాట్యమండలి

ప్రజాశక్తి-నరసరావుపేట

ప్రజా గొంతుక ప్రజానాట్యమండలి అని ప్రజానాట్యమండలి సాంస్కృతిక కళలు కళ కోసం కాదని ప్రజల కోసమని నరసరావుపేట నియోజకవర్గ టిడిపి బాధ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. స్థానిక అమూల్య నర్సింగ్ హోమ్‌లో డాక్టర్ చదలవాడ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరించారు. ప్రజానాట్యమండలి ప్రజలను చైతన్యం చేసేందుకు అనేక కళారూపాలను సృష్టిస్తుందని అన్నారు. ప్రజల గుండెచప్పుడై నేటికీ అనేక కళారూపాలను తయారు చేస్తూ ప్రజల గొంతుకై వినిపిస్తుందన్నారు. యువతను పెడదారి పట్టించేటువంటి సంస్కృతి నుండి ప్రజా సంస్కృతి వైపు మరలించాలని ఇది ప్రజా నాట్యమండలికి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా కార్యదర్శి టి.పెద్దిరాజు, జిల్లా కమిటీ నాయకులు నాగమ్మ భాయ్, తులసి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చదలవాడ అరవిందబాబు

మహిళలు చైతన్యవంతంగా ఎదగాలి

ప్రజాశక్తి-నరసరావుపేట

మహిళలు అన్ని రంగాల్లో చైతన్యవంతంగా ఎదగాలని టిడిపి నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో మహిళా జాగృతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముఖ్య అతిథులుగా ఎన్ఆర్ మహిళా ప్రధాన కార్యదర్శి కృష్ణ ప్రియ మాట్లాడుతూ సమాజంలో నిత్యం మహిళలపై దాడులు,అత్యాచారాలు జరుగుతున్నాయని అన్నారు. వీటిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. మాజి ఎంపిపి రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి ఎం. విజేత మాట్లాడారు. కార్యక్రమంలో కనుమూరి లక్ష్మీ, ఉదయశ్రీ, కె. నాగజ్యోతి, కె. రాధిక, రమ్య, డి. శివపార్వతి, మహిళలు పాల్గొన్నారు.

ఇది భారాల ప్రభుత్వం : టిడిపి

ప్రజాశక్తి- పెదకూరపాడు

పేద ప్రజలపై భారాలు వేయటమే వైసిపి లక్ష్యమని పెదకూరపాడు మండల తెలుగు మహిళ నేతలు విమర్శించారు. ఆదివారం మండలంలోని పరస గ్రామంలో మాటామంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారాలు వేసే వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలన్నారు. జీవో నెంబర్ ఒకటి జారీ చేయటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. సరిపూడి కృష్ణకుమారి, షేక్ ముంతాజ్, నూతక్కి ఈశ్వరి, కావూరి సుజాత, కొండ్రు పద్మలత, వై అరుణ, పరస గ్రామ పార్టీ అధ్యక్షులు సరిపూడి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

పింఛన్లు లేనట్టేనా...?

- పట్టణంలో నిలిచిన 450 పింఛన్లు
- ఆందోళనలో దరఖాస్తుదారులు

ప్రజాశక్తి- వినుకొండ

2022 జూన్ మాసం నుండి డిసెంబర్ వరకు రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాల నుండి వచ్చిన పింఛన్లు దరఖాస్తులను పరిశీలించి 2023 జనవరి నూతన పింఛన్లనుప్రభుత్వం మంజూరు చేసింది. కాని వినకొండ పట్టణంలోని సుమారు 450కి పైగా పింఛన్లు నిలిచిపోయాయి. దీంతో దరఖాస్తుదారులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. వినుకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాలతో పాటు, వినుకొండ పట్టణంలో కూడా ఆయా సచివాలయం నుండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి నూతన పింఛన్లు ప్రభుత్వం మంజూరు చేసింది. నియోజకవర్గంలోని ఈపూరు, శావల్యాపురం, బొల్లాపల్లి, నూజెండ్ల, మండలాలతోపాటు వినుకొండ మున్సిపాలిటీ పరిధిలో చేసుకున్న దరఖాస్తులను పరిశీలించిన అధికారులు అర్హులకు నూతన పింఛన్లు మంజూరు చేశ ఆరు. కానీ ఒక్క వినుకొండ మండలానికి మాత్రం నూతన పెన్షన్లు మంజూరు కాలేదు. మండలంలోని 15 గ్రామ సచివాలయాల పరిధిలో 25 గ్రామపంచాయతీల నుండి సుమారు 450కి పైగానే పింఛనుదారులు . క్యాస్ట్, ఇన్కమ్, ఆధార్ అప్డేట్ ధ్రువీకరణ పత్రాలతో వాళ్ళ పరిధిలోని వాలంటరీల ద్వారా పెన్షన్లకు దరఖాస్తు చేశారు. ఆయా దరఖాస్తులను గ్రామ సచివాలయాల్లో వెల్ఫేర్ అసిస్టెంట్‌ల ద్వారా ఆన్లైన్ చేసి ప్రభుత్వానికి పంపించడం జరిగింది. సర్ఫ్ అధికార యంత్రాంగం రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన పెన్షన్ల దరఖాస్తులను పరిశీలన చేసి తిరిగి అప్రూవల్ కోసం ఎంపీడీవో లాగిన్లకు రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేశారు. ఈ ప్రక్రియలో వినుకొండ నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఎంపీడీవోలు, వినుకొండ పురపాలక సంఘ కమిషనర్ నూతన పెన్షన్ల దరఖాస్తులను తిరిగి అప్రూవల్ చేసి ఆన్లైన్లో పంపడం జరిగింది. కానీ ఒక్క వినుకొండ ఎంపీడీవో సుందర్ రెడ్డి నూతన పింఛన్లకు అప్రూవల్ ఇవ్వకపోవడం వలన 25 పంచాయతీ పరిధిలో సుమారు 450 పింఛన్లు నిలిచిపోయాయి. దీంతో సచివాలయ ఉద్యోగులు వాలంటరీలు ఒక్కసారిగా అవాక్ అయ్యారు. ఆరు నెలలుగా కష్టపడి దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులు, వారి పెన్షన్ మంజూరుకు ధ్రువీకరణ పత్రాల సేకరణ, విచారణ, ఆన్లైన్ అప్లోడ్ ఇలా చేసిన కష్టమంతా వృధా అయిందని నిరాసకు గురయ్యారు. ఈ ఏడాది ఆయా గ్రామ పంచాయతీలోని అధికార పార్టీ నాయకుల ప్రమేయంతో నూతన పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియ జరిగింది. నూతన సంవత్సరం కానుకగా ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు నూతన పెన్షన్లు అందచేస్తామనే ఆశతో ఎదురుచూసిన వైసిపి నాయకులకు, పెన్షన్ లబ్ధిదారులకు నిరాశ మిగిలింది. నూతన పింఛన్లు మంజూరు నిలిచిపోవడంతో పెన్షన్ దరఖాస్తుదారులు అధికార పార్టీ నాయకులను, సచివాలయ సిబ్బందిని, వాలంటీర్లను నిలదీస్తున్నారు. దరఖాసు_్తదారులను శాంతిపరిచేందుకు జనవరి 15వ తేదీన నూతన పెన్షన్లు వస్తాయని నమ్మిస్తున్నారు కానీ ఒకసారి సర్ఫ్ ద్వారా పెన్షన్ల మంజూరు ప్రక్రియ పూర్తి అయిన తర్వాత తిరిగి ఆరు నెలలకే నూతన పెన్షన్లు మంజూరు జరుగుతుందని, ఇప్పటివరకు వినకొండ మండలంలోని 15 సచివాలయాలు, 25 పంచాయతీల నుండి వచ్చిన పెన్షన్ దరఖాస్తులకు జూన్లో మంజూరయ్యే అవకాశం ఉందని కొందరు ఉన్నతాధికారులు అంటున్నారు. పల్నాడు జిల్లాలో అన్ని మండలాల ఎంపీడీవోలు నూతన పెన్షన్ల దరఖాస్తులకు అప్రూవల్ ఇవ్వటం, ఒక్క వినుకొండ మండలంలో అప్రూవల్ ఇవ్వకపోడం ఎమిటని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ఉన్నత అధికారులు స్పందించి వినుకొండ మండలానికి సంబంధించిన నూతన పింఛన్లు మంజూరు చేసి అర్హులైన లబ్ధిదారులను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

సరుకులు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

కష్టాల్లో ఉన్న వారికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆ సంస్థ ఫౌండర్, చైర్మన్ షేక్ జాన్ సైదా అన్నారు. ఆదివారం స్టానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన్‌లో జ్ఞానేశ్వర ఫౌండేషన్ సహకారంతో ప్రైవేట్ టీచర్స్‌కి నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఆర్థికంగా బాధపడే వారికి సహాయం అందించేందుకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ ముందుంటదన్నారు. అనంతరం 50 మందికి నిత్యావసరకులను ప్రైవేట్ టీచర్స్‌కు జాన్ సైదా పంపిణీ చేశారు. ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోషియేషన్ అధ్యక్షులు బి.మనోహర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నాయకులు షేక్ అబ్దుల్ రవూఫ్, గొంటు శ్రీనివాసరెడ్డి, బివి రెడ్డి, షేక్ కరిముల్లా, ఎం. శేషిరెడ్డి, ఎన్.శ్రీకాంత్, మెహిద్దీన్, శ్రీకాంత్ రెడ్డి, అసోసియేషన్ ఉపాధ్యక్షులు సతీష్, ప్రైవేట్ టీచర్స్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వినుకొండ

ప్రతి నెలా ఆర్థికంగా వెనుక బడిన బ్రాహ్మణ కుటుంబాలకు బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం జీవి మాధవరావు కార్యాలయంలో బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు.ఎ చింతలచెరువు రాఘవేంద్ర రావు, ఉ.మల్లి ఖార్జున రావు, జె. చంద్రమోళి, డి. చంద్ర శేఖర్ శాస్త్రి ఈపూరు ,డి. రామమూర్తి, చింతలపూడి బాబు బాలాజి, హైదరాబాదు చింతలపూడి సుబ్బారావుల సహాయ సహకారంతో అందజేశారు. అనంతరం దాత పుట్టం రాజు నారాయణ రావుని శాలువా, మెమంటో, పూల మాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమములో రఘు, మంత్రి రాజు సత్య నారాయణ , ఎం.వి శర్మ, ఎ. వెంకటేశ్వరరావు, బి. సుబ్రహ్మణ్యం,డి.నాగేశ్వరావు, సిహెచ్.భద్రయ్య, ఎ.రామకృష్ణ, ఎస్ఎం శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-రొంపిచర్ల

ఉచిత వైద్య శిబిరాలతో గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు మేలు జరుగుతుందని, పేద ప్రజలు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని టిడిపి రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని సంతగుడిపాడులో ఆదివారం శేషాద్రి హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో శేషాద్రి హాస్పిటల్ అధినేత ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ గోనుగుంట్ల రామ్ కిషన్ (అంకాలజిస్ట్) పాల్గొని వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో 138 మందికి బీవీ, షుగర్ థైరాయిడ్ వంటి సాధారణ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రసూతి వైద్య నిపుణులు వావిలాల నీల హారిక మహిళలకు వైద్యసేవలు అందించారు. కమిటీ సభ్యులు కె. సుబ్బారావు, కె. నాగేశ్వరరావు,వి. ఏడుకొండలు, మెడికల్ క్యాంపు సభ్యులు శేషాద్రి హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ప్రజాశక్తి ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రజాశక్తి నిత్యం కార్మిక, కర్షక, పేద బడుగు బలహీన వర్గాల గొంతుకై వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారథిలా పని చేస్తోందన్నారు.

అధిక ధరలు, పన్నులతో పేదలపై భారం

ప్రజాశక్తి - అమరావతి

పేదల ప్రజలపై అధిక ధరలు, పన్నులు వసూళ్లు చేస్తూ వైసిపి ప్రభుత్వంభారాలు మోపుతుందని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మండల పరిధిలోని నెమలికల్లులో ఆదివారం ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక, వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగానికి ,అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్న రైతులకు, కౌలు రైతుల కుటుంబాలకు పరిహారం చెల్లించకుండా రైతులను వైసిపి ప్రభుత్వం నట్టేట ముంచిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. నిరుద్యోగ యువత డ్రగ్స్, గంజాయి మత్తులో యువత చిత్తవుతున్నారని అన్నారు. నెంబర్ వన్ జీవోను తీసుకొచ్చి రాష్ట్రంలో ఎమర్జెన్సీని తలపించిన ముఖ్యమంత్రికి రోజుల దగ్గర పడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ వెన్నా సాంబశివరెడ్డి, టిడిపి నాయకులు కె. వసంతరావు, భవిరిశెట్టి వెంకటేశ్వరరావు, పెనుమత్స రామకృష్ణ, వి. ధర్మారావు,షేక్ జానీ, వి. వెంకట్రావు, ఎ. శివాజీ, సాంబశివరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కొమ్మాలపాటి శ్రీధర్

11న ఎంఆర్‌పిఎస్,ఎంఎస్‌పిల జాతీయ మహాసభ

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

ఈనెల 11వ తేదీన జరిగే ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌ఎపి అనుబంధ సంఘాల జాతీయ మహాసభను జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్,ఎంఎస్‌పి నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ బస్టాండ్ అంబెడ్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన అత్యావసర సమావేశంలో వారు మాట్లాడుతూ కర్ణాటకలోని బెంగళూరు పట్టణంలో జరిగే ఈ మహాసభకు ప్రత్తిపాడు నియోజకవర్గంలోని కాకుమాను, వట్టిచెరుకూరు, ప్రత్తిపాడు,గుంటూరు రూరల్, పెదనందిపాడు అన్ని మండల కేంద్రాల నుండి ముఖ్య నేతలు సభకు తరలి రావాలని అ పార్టీ నాయకులు దున్న సాంబయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కె.అంకయ్య మాదిగ, వి. ప్రభాకర్ మాదిగ, టి. యేసు పాదం మాదిగ, పి. హేమంత్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

సంఘటిత పోరాటాలతో సమస్యలు పరిష్కారం

ఎబి విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎస్ ఎన్ రెడ్డి

ప్రజాశక్తి - గుంటూరు : స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్థాపించిన ఆంధ్ర బ్యాంక్ విశ్రాంత ఉద్యోగుల సంఘం సంఘటిత శక్తితో సమస్యల పరిష్కారానికి కషి చేస్తామని ఆ బ్యాంకు విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎస్‌ఎన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అసోసియేషన్ సర్వసభ్య సమావేశం స్థానిక బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎన్ గణేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్ ఎస్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ 2020 సంవత్సరంలో శత దినోత్సవాలు ఘనంగా జరుపుకోవాలనే క్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయ పార్టీల నాయకుల నిర్లక్ష్యంతో ఆంధ్ర బ్యాంక్ యూనియన్ బ్యాంక్ గా రూపాంతరం చెందటం బాధాకరమన్నారు. 2020 సంవత్సరంలో 3 జాతీయ బ్యాంకులను విలీనం చేసిన నేపథ్యంలో బ్యాంకుల యజమాన్యాలు ఉద్యోగుల్లోకి ఇచ్చిన హామీలు మర్చిపోవడం విచారకరమని చెప్పారు. విశ్రాంతి ఉద్యోగుల ప్రయోజనాలకు భంగం కలుగకుండా యాజమాన్యాలపై ఒత్తిడి తీసుకొచ్చి వారికి కావలసిన అన్ని రకాల సౌకర్యాలను సాధిస్తామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో విశ్రాంత జనరల్ మేనేజర్ సిహెచ్ శ్రీనివాస్ శాస్త్రి, ఆంధ్ర బ్యాంక్ రిటైరీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు వారణాసి కష్ణమూర్తి, ఆంధ్ర ప్రదేశ్ బ్యాంక్ రిటైరీస్ ఫెడరేషన్ చైర్మన్ ఎం బి శంకరరావు, ప్రధాన కార్యదర్శి ఎల్లారావు, సహాయ కార్యదర్శి వీరారెడ్డి, గుంటూరు జిల్లా బ్యాంకు రిటైర్డ్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు కె హరిబాబు, ప్రధాన కార్యదర్శి కెవిబి మురళీ కష్ణారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 24/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT.LTD. Macherla Branch Represented by its, Legal Officer.
.... Disputant

A N D

Syamala Sandepogu & Other
.... Opponents

To
1. Syamala Sandepogu, W/o.Babu, Aged About:40 Years, Occ:Business, R/o.P-936, Pylon Colony, Nagarjuna Sagar, Nalgonda, T.G.
2. Shiva Kumar Aalakunta, S/o.Raja Shekhar A, Aged About:30 Years, Occ:Police Constable, AR-2384, R/o.E.774, Pllon Colony, Gandhi Bazar, Jammamakota, Guntur Dist, Andhrapradesh.
3. Madhava Bellamkonda, S/o.Bala Rangaiah.B, Aged About:44 Years, Occ:Police Constable-3956, R/o.Q.No.E/6, Old 48 Police Lines Govt Press, Kothapeta, Guntur Dist, Andhra Pradesh.
4. Prasad Sandepogu, S/o.Savaranna.S, Aged About:54 Years, Occ:Police Constable-1173, R/o.21-77, Harijanawada, IEETA (PO), Mahaboobnagar, Guntur Dist, A.P.
5. Haron Rao Jonnalagadda, S/o.Irmiya.J, Aged About:29 Years, Occ:Police Constable-4740, R/o.1-133, Komerapudi, Sateenapalli, Guntur Dist, Andhra Pradesh.
6. Narayana Kyama, S/o.Laxmaiah.K, Aged About:55 Years, Occ:Driver, R/o.Q.No.B/567, Hill Colony, Nalgonda, T.G.
7. Babu Sandepogu, S/o.Erranna.S, Aged About:49 Years, Occ:Business, R/o.Q.No.P/936, Pylon Colony, Nagarjuna Sagar, Nalgonda, T.G.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 21-01-2023..

Hence, you are hereby informed to appear before this court on 21-01-2023. at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 01.01.2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 29/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT.LTD. Macherla Branch
Represented by its, Legal Officer.
.... Disputant

A N D

NAGIREDDY TEEGURI & Other
.... Opponents

To
1. NAGIREDDY TEEGURI, S/o. Narsi Reddy, aged about: 33 years, Occ: Contract Employee, R/o. D NO 6-42/A, MAIN ROADBHAIRAVUNIPADU PO, MACHERLA MD, GUNTUR DT.
2. VIJAYAKUMAR CHITIPIRALA, S/o.CHANDRA SEKDHAR, aged about 41 years, Occ: Technician Gr-IV, R/o. b/48, power graidcolony, TALLAPALLI POST, MACHERLA MANDAL GUNTUR DIST, ANDHRA PRADESH.
3. PRAVEEN KUMAR NALLA, S/o.BHADRAYYA, aged about 30 years, Occ: Technician Gr-IV, R/o. 11-283, VICTO-RIA JUTEMILL LINE, UTTAR CHANDANNAGER WEST GENGAL, MACHERLA, ANDHRA PRADESH.
4. SREENIVASA RAO PERURI, S/o.VENKATESWARA RAO, aged about 41 years, Occ: Technician Gr-IV, R/o. B/328, PHASE 1ALLWYN COLONY, TIRUMALAGIR, KUKATPALLY HYD, TELANGANA.
5. VIJAY KUMAR ANNARAM, S/o.AGAMAIAH, aged about 32 years, Occ: Technician Gr-IV, R/o. 3-144/7, BALA-JINAGAR, OPP.GEETHMANDHI, GUNTUR, ANDHRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 21-01-2023.

Hence, you are hereby informed to appear before this court on 21-01-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 01.01.2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 8/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT.LTD. Macherla Branch Represented by its, Legal Officer.
.... Disputant

A N D

RATNA KUMARI SANTHAVARAPU & Other
.... Opponents

To
1. RATNA KUMARI SANTHAVARAPU, D/o. Srinivas Rao, aged about: 32years, Occ: Business, R/o. H NO 32/2, RIGHT BANK, NAGARJUNA SAGAR, GUNTUR.
2. MOHAN PERUMALLA, S/o.VENKATAIAH P, aged about 33 years, Occ: Constable SPF-5091, R/o. 2-16, MARRIPEDA, WARANGAL, TELANGANA.
3. DURGA RAO PALAKEEDU, S/o.NARASAIAH P, aged about 29 years, Occ: Constable SPF, R/o. 12-3, BETHAVOLU, CHILUKURU NALGONDA, TELANGANA.
4. ARAVIND JADAV, S/o.BABU J, aged about 29 years, Occ: Constable SPF- 4378, R/o. 4-29, DODARNA THANDA, ADIL-ABAD, TELANGANA.
5. RAMANA PEDDI REDDY, S/o.MALLAIAH P, aged about 40 years, Occ: Head Constable SPF-1661, R/o. 4-90, SHAYAM PET, WARANGAL, TELANGANA.
6. S.Srinivasa Rao, S/o.Chinna Brahmam, Occ:Business, R/o.H.No.32/2, V P South, Macherla, Guntur.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 21 -01-2023.

Hence, you are hereby informed to appear before this court on 21-01-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 01.01.2023

ఆయుర్వేద వైద్యంతో సత్ఫలితాలు

ప్రజాశక్తి-తాడేపల్లి : ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక రోగాలకు సత్ఫలితాలు వస్తాయని సురక్ష అకాడమీ ఆయుర్వేద యోగ డాక్టర్ కె.పూర్ణరాజేశ్వరి తెలిపారు. తాడేపల్లి పట్టణంలోని ప్రజాశక్తి కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన సురక్ష అకాడమీ ఆయుర్వేద, యోగ క్లినిక్ మరియు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అన్ని రకాల కీళ్లనొప్పులకు, మోకాళ్లనొప్పి, నడుంనొప్పి, మెడ, భుజం, మోచెయ్యి, పాదాల నొప్పులకు ఎటువంటి దుష్ఫరిణామాలు లేకుండా ఆయుర్వేద వైద్యంలో నివారణ, నియంత్రణ చేయబడుతుందని చెప్పారు.

శనివారం తమ క్లినిక్‌లో ఫ్రీ మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు చెప్పారు. తనతో పాటు డాక్టర్ మాణిక్వేశ్వరరా బిఎఎంస్, ఎంఎ పిజిడి (యోగ), డిఎన్‌డి మరియు సురక్ష అకడమీ వైద్య బృందం సేవలందించినట్లు చెప్పారు. సుమారు 40 రకాల వ్యాధులకు తక్షణ నివారణ వైద్యం అందించనున్నట్లు చెప్పారు. వ్యాధులు రాకుండా నివారించుకోవడానికి ప్రివెంటీవ్ కేర్ తోడ్పడుతుందన్నారు. అన్ని రకాల కేన్సర్లు రాకుండా ఉండటానికి హోమియోపతి వైద్యం ద్వారా రేడియేషన్ వల్ల కలిన దుష్ఫరిణామాలకు కూడా తగ్గించుకోవచ్చని చెప్పారు. దినదినాభివృద్ధి చెందుతున్న తాడేపల్లి ప్రాంతంలో ఇక్కడ ఉన్న అందరికీ ఆరోగ్యం, మహాభాగ్యం సురక్షతో సాధ్యమని తెలిపారు. అందం, ఆరోగ్యం, యవ్వనం, కార్యదీక్షత, ఏకాగ్రత, శక్తియుక్తులతో పాటు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సురక్ష ఆయుర్వేద వైద్యం ఉపయోగపడుతుందని చెప్పారు. ఆయుర్వేద వైద్యం అంటే మందులు వేడి చేస్తాయని, కిడ్నీలు పాడవుతాయని, నాటు వైద్యం అని అపోహలకు ఫుల్‌స్టాప్ పెట్టాలని కోరారు. మోకాళ్లు అరిగిపోయిన వారికి ప్రత్యేక చికిత్స తమ దగ్గర అందిస్తున్నట్లు తెలిపారు. మెడ, నడుము, భుజం అరిగిపోయి సురక్ష వైద్యంతో సురక్షితంగా ఉంటున్న వారిని పరిచయం చేశారు. గ్రామాలకు కూడా వెళ్లి ఉచిత వైద్యసేవలు అందించాలనుకున్నట్లు తెలిపారు. ఏ శరీరతత్వానికైనా ఆయుర్వేద మందులు ఉపయోగపడతాయని చెప్పారు. కాళ్ల ఆనలకు కూడా వైద్యం అందించనున్నట్లు చెప్పారు. ఎటువంటి వ్యాధికైనా ఐదు రోజుల్లో కొంతమేర సత్ఫలితాలు వస్తున్నట్లు చెప్పారు. మిగతా వివరాలకు తమ క్లినిక్‌కు వచ్చి వివరాలు తెలుసుకోవచ్చని చెప్పారు.

మరిన్ని వివరాలకు డాక్టర్ పూర్ణరాజేశ్వరి, 9848294686 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 36/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT.LTD. Macherla Branch Represented by its, Legal Officer.
.... Disputant

A N D

NAGENDRABABU YALAMADRI & Other
.... Opponents

To
1. NAGENDRABABU YALAMADRI, S/o. Ranganayulu, aged about: 22years, Occ: Business, R/o. 16-78, 7Th Ward, Kondametla bazar, Vinukonda, Guntur District, ANDHRA PRADESH.
2. PRAKASAM TENALI, S/o.JAKARAIAH T, aged about 55 years, Occ: Asst Manager Co-operative Central Bank, R/o. 5-7-15, ATHOTA VARI STREET, ITHA NAGAR, TENALI GUNTUR DT, ANDHRA PRADESH.
3. NAGA RAJU CHILAKA, S/o.SILAS RAO CH, aged about 36 years, Occ: Head Messenger SBI, R/o. 7-6-862, SUNDARA RAMAIAHNAGAR, 1ST LIEN, GUNUR DT, ANDHRA PRADESH.
4. PITCHAIAH KOLA, S/o.MALLAIAH K, aged about 51 years, Occ: Post Man, R/o. 12-21-113/5, KAMBHAM PALEM, PRAKESH NAGAR, NARSARAOPET M D GUNTUR DT, ANDHRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 21-01-2023.

Hence, you are hereby informed to appear before this court on 21-01-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 01.01.2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 38/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT.LTD. Macherla Branch Represented by its, Legal Officer.
.... Disputant

A N D

BRAHMAREDDY DEVARAM & Other
.... Opponents

To
1. BRAHMAREDDY DEVARAM, S/o. Srinivas Reddy, aged about: 34years, Occ: Asst, R/o.Mukundapuram, Munagala, Nalgonda, T.G.
2. VENKATA VAMSI KRISHN REDDY NEELAPU, S/o.BASAVESWARA REDDY N, aged about 27 years, Occ: Asst Engineer, R/o.A-20, NAGARJUNA SAGAR, V.P SOUTH , GUNTUR DIST, ANDHRA PRADESH.
3. VENKATESH ANATHARAPU, S/o.SATYANARAYANAA, aged about 28 years, Occ: Asst, R/o. 9-9-60,, WEST BAL-AJI STREET, VIZIANAGARAM, D GUNTUR DIST, ANDHRA PRADESH.
4. UMEJAJ SAYYAD, S/o.KARIM SD, aged about 28 years, Occ: Asst Bm, R/o.1-255, LINGAPURAMCOLONY , MACHERLA ,GUNTUR DIST, ANDHRA PRADESH

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 21-01-2023.

Hence, you are hereby informed to appear before this court on 21-01-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 01.01.2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 40/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT.LTD. Macherla Branch
Represented by its, Legal Officer.
.... Disputant

A N D

RAJASHEKAR DASARI & Other
.... Opponents

To
1. RAJASHEKAR DASARI, S/o. Amaralingam, aged about: 43years, Occ: Business, R/o.TALLAPALLI PO, MACHERLA MD, GUNTUR DT, ANDHRA PRADESH.
2. ABRAHAM LINCON GARIKAPAATI, S/o.BHAGESWARA RAO G, aged about 43 years, Occ: RTC Cnductor, R/o. 6-7-5, CHITTI STON PET, SATTENAPALLI, GUNTUR DIST, ANDHRA PRADESH.
3. RAJA RAO NILAPU, S/o.RAMA RAO N, aged about 47 years, Occ: JUNIOR SANITORY ASSISTANT, R/o. 1-26-C, VIJAYAPURI SOUTH, NAGARJUNA SAGAR, GUNTUR DIST, ANDHRA PRADESH.
4. SIVA KESAVA VELNATI, S/o.KOTAIAH V, aged about 25 years, Occ: Collection Incharge, R/o. 3-30/A, KAMBAM PUDI, MACHERLA, GUNTUR, ANDHRA PRADESH.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 21-01-2023.

Hence, you are hereby informed to appear before this court on 21-01-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 01.01.2023

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
Dispute. No. 43/2022

Between:
KAPIL CHITS (KOSTA) PVT.LTD. Macherla Branch Represented by its, Legal Officer.
.... Disputant

A N D

BHAKTAVATSALAM KOTTE & Other
.... Opponents

To
1. BHAKTAVATSALAM KOTTE, S/o. Sidda Ramaiah, aged about: 39years, Occ: Head Constable-1382, R/o. 8-12/2 PLOT NO 20, SRI SAI NAGAR COLONY SAROOR NAGAR, HYDERABAD, T.G.
2. RAJA KUMAR IPPARTHI, S/o.ADAYYA I aged about 28 years, Occ: Constable-3528, R/o. 2-3-647/B/16/A, NEWPREM NAGAR, AMBER PET, HYDERABAD, TELANGANA.
3. ARAVIND JADAV, S/o.BABU J, aged about 29 years, Occ: Constable-4378, R/o. 2-3-663/49/98/9, NEWPREM NAGAR, AMBERPET, HYDERABAD, TELANGANA.
4. VENKATAPPAIAH YENDURI, S/o.VENKATA NARASAIAH Y, aged about 28 years, Occ: Constable-4972, R/o.CHITTAPURAM PO, IPURU MD, GUNTUR DIST, ANDHRA PRADESH.
5. SURESH KUMAR GADAPA, S/o.PURUSHOTHAM G, aged about 32 years, Occ: Constable-4630, R/o. 10-05-780, SRI NAGAR, THUKARAM GETE, HYDERABAD, TELANGANA.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 21-01-2023.

Hence, you are hereby informed to appear before this court on 21-01-2023 at 10.00 A.M, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

// BY ORDER OF THE COURT //
J.SRINIVAS REDDY,
ADVOCATE,
Guntur Dist.
NARASARAO PET,
Date: 01.01.2023

పౌష్టికాహారం పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి-నర్సరావుపేట

అంగన్ వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ పల్నాడు జిల్లా అధికారి బి.అరుణ అన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు తగిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తామని తెలిపారు. ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు అంశాలు తెలియజేశారు.

బి.అరుణ, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్

ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలు?

పల్నాడు జిల్లాలోని 28 మండలాలలో ఐ సి డి ఎస్ ప్రాజెక్టు పరిధిలో 2031 అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ చేస్తు న్నాం.

పౌష్టికాహారం కింద ఏయే ఆహారం పంపిణీ చేస్తున్నారు?

పాలు, గుడ్లు, చిక్కి, ఖర్జూరం, అటుకులు, బాలామృతం, రాగి పిండి, జొన్న పిండి, బెల్లం పంపిణీ చేస్తున్నాం.

ఫౌండేషన్ స్కూల్స్ ద్వారా ప్రవేశాలు?

అంగన్వాడీ కేంద్రాలను ఫౌండేషన్ స్కూల్స్ గా మార్చి ప్రాథమిక పాఠశాలల్లో గదుల లభ్యతను బట్టి ఫౌండేషన్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నాం. ఈ ఏడాది 3 నుండి 6 ఏళ్ళ వయసు లోపు ఉన్న 35,072 మంది చిన్నారులకు ఈ స్కూల్సులో ప్రవేశం కల్పిస్తున్నాం. చిన్నారులకు ఆంగ్లమాధ్యమం పుస్తకాలను అందచేస్తున్నాం.

పౌష్టికాహారం పంపిణిలో లోపాలు?

అంగన్వాడీ కేంద్రాలలో లబ్ధిదారులకు పౌష్టికాహారంలో లోపాలు లేవు. ప్రభుత్వం కాంట్రాక్టర్ల ద్వారా అందిస్తున్న వస్తువులను యథాతథంగా అందిస్తున్నాం. నాణ్యత కలిగిన ఆహార పదార్థాలను పంపిణీ చేస్తున్నాం. సంబంధిత కాంట్రాక్టర్ ఆయా ఆహార పదార్థాలను నిల్వ చేసిన గోదాముకు చేర్చగానే ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అధికారులు గుడ్లు సైజు ఆయా ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించిన అనంతరం అంగన్వాడి కేంద్రాలకు తరలిస్తున్నాం. నాణ్యత పై ఇప్పటివరకు ఎటువంటి ఫిర్యాదులు రాలేదు. ఏమైనా ఫిర్యాదులు వస్తే తక్షణమే సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా సమస్య పరిష్కరిస్తాం.

ఖాళీ పోస్టులు ఎన్ని ఉన్నాయి.. ఎప్పుడు భర్తీ చేస్తారు?

జిల్లా వ్యాప్తంగా అర్హులైన అంగన్వాడీ ఆయాలకు పదోన్నతి కల్పించాల్సి ఉంది. అంగన్వాడి వర్కర్ పోస్టులు 38, హెల్పర్ పోస్టులు 52 ఖాళీలు ఉన్నాయి. ఉన్నతాధికారుల సూచనల మేరకు త్వరలో ఆయా పోస్టులను భర్తీ చేసి అంగన్వాడీ వ్యవస్థలో ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహిస్తాం.

గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం ఎంత మందికి అందిస్తారు?

వైయస్సార్ సంపూర్ణ భోజన పథకం ద్వారా పల్నాడు జిల్లా వ్యాప్తంగా 12,399 మంది గర్భిణులకు 13,757 మంది బాలింతలకు అదేవిధంగా 7 నెలల నుండి 6 ఏళ్ల వయసులోపు గల 90,163 చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నాం.

సొంత భవనాలు ఎన్ని ఉన్నాయి?

పల్నాడు జిల్లాలోని 2031 కేంద్రాలలో 546 సొంత భవనాలలో కమ్యూనిటీ భవనాలలో 400 (అద్దెరహిత అంగన్వాడీ కేంద్రాలు) నిర్వహిస్తుండగా 1085 అద్దె భవనాలను నిర్వహిస్తున్నాం. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికీ 13 సొంత భవనాలు నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. అంగన్వాడీ కేంద్రాల నిర్మాణాలకు సంబంధించి ఉన్నతాధికారులకు నివేదించాం. అద్దె, అద్దె రహిత మరియు సొంత భవనాలు అనే తేడా లేకుండా నిర్వహిస్తున్నాం.

జాతీయ తైక్వాండో పోటీలకు గుంటూరు క్రీడాకారిణి

అభినందించిన ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

విద్యార్థినుల ఆత్మరక్షణకు మాత్రమే కాక వారిలో ఆత్మస్థైర్యం పెంచేందుకు తైక్వాండో వంటి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి తెలిపారు. కడప జిల్లా రైల్వే కోడూరు స్కూల్ గేమ్స్ సెక్రెటరీ శారద ఆధ్వర్యంలో జరిగిన 66వ రాష్ట్ర స్థాయి తైక్వాండో ఎంపికలకు సంబంధించి అండర్ 19 కేటగిరీలో 59 నుంచి 63 కేజీల విభాగంలో గుంటూరు మైస్పేస్ టైక్వాండో అకాడమీ క్రీడాకారిణి రాచమల్లు కళా జ్యోష్ణ రాష్ట్ర స్థాయిలో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఆదివారం బృందావన్ గార్డెన్స్‌లోని క్యాంపు కార్యాలయంలో తనను కలిసిన కళా జ్యోష్ణను ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, డిసిసిబి ఛైర్మన్ లాలుపురం రాము అభినందించారు. జ్యోష్ణ తండ్రి మహేశ్వరరెడ్డి, కార్పొరేటర్లు పడాల సుబ్బారెడ్డి, షేక్ రోషన్, వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ పర్యటనకు బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పెదకాకాని మండలం వెనిగండ్ల సోమవారం కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జరిగే స్కాలర్‌షిప్‌ల పంపిణీకి గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్‌పి ఆరీఫ్ హాఫీజ్ ఆదివారం పరిశీలించారు. మంగళగిరి డిఎస్‌పి రాంబాబు, సిఐ సురేష్ బాబులకు బందోబస్తులకు సూచనలు చేశారు.

ఉద్యమస్ఫూర్తితో ఆవాజ్ రాష్ట్ర మహాసభ ప్రారంభం

ఆకట్టుకున్న ర్యాలీ, సాంస్కృతిక కార్యక్రమాలు

ముషాయిరాకు ప్రేక్షకులు ఫిదా

గుంటూరులో నిర్వహిస్తున్న ఆవాజ్ రాష్ట్ర రెండవ మహాసభ ఉద్యమ స్ఫూర్తితో ఆదివారం ప్రారంభమయ్యింది. మహాసభ సందర్భంగా స్థానిక పొన్నూరు రోడ్డులోని అంజుమన్ హైస్కూల్లో, మర్‌హుమ్ షేక్.అల్లాభక్షు కళావేదికపై నిర్వహించిన ముషాయిరా, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. తొలుత మహాసభల ప్రాంగణం నుండి అంజుమన్ స్కూల్ వరకూ ర్యాలీ నిర్వహించారు. మతోన్మాదం నశించాలని, మత సామరస్యం వర్ధిల్లాలి అనే నినాదాలతో ర్యాలీ ఆద్యంతం ఉత్సాహంగా సాగింది. ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్, గాయకులు రాజా రమేష్, రంగ, వలి, సుజాత, మౌలాలి తదితరులు ' దేశమును ప్రేమించు మన్న- మంచి అన్నది పెంచుమన్న', 'పాడుదమా స్వేచ్ఛాగీతం-ఎగరేయుదమా జాతి పతాకం', వంటి గేయాలు గేయాలు అలరించాయి. అలాగే ప్రొఫెసర్ ఎంవిఎస్ కోటేశ్వరరావు మెమోరియల్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించి ఆజాది..ఆజాదీ నృత్య గేయం అలరించింది. అలాగే పలువురు ప్రతినిధులు దేశంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై ముషాయిరా(కవితలు) వినిపించారు. మహాసభల ప్రారంభ సూచికగా ఆవాజ్ జెండాను సీనియర్ నాయకులు ఇక్బాల్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆవాజ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను జస్టిస్ చంద్రకుమార్ ఆవిష్కరించారు.

ప్రజాశక్తి - గుంటూరు

చంద్రకుమార్‌కు స్వాగతం పలుకుతున్న ప్రజాసంఘాల నాయకులు

నృత్య ప్రదర్శన చేస్తున్న ఎంవిఎస్ స్కూల్ విద్యార్థులు

గేయాలు ఆలపిస్తున్న ప్రజానాట్యమండలి కళాకారులు

మాటా మంతి... ఎంఎ గవూర్, చంద్రకుమార్,చాంద్‌బాషా

సదస్సుకు హాజరైన రాష్ట్ర మహాసభ ప్రతినిధులు, ప్రజలు



ప్రజాశక్తి పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న ప్రతినిధులు

కేలండర్ ఆవిష్కరిస్తున్న జస్టిస్ చంద్రకుమార్, గపూర్, చిష్టి తదితరులు